సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
శనివారం 22 జూన్ 2024
పేజీలు : 13


## యోగాతో సంపూర్ణం ఆరోగ్యం...

★స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూన్21)ః యోగతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు.శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆయన నగరంలోని తన నివాసంలో ప్రాణాయామం యోగా చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే యోగా తప్పనిసరి చేయాలన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజు ఉదయం యోగ తప్పనిసరి అని, యోగ ఆరోగ్యంతో పాటు శారీరక మానసిక ఒత్తిడిని కూడా తగ్గిస్తుందని తెలిపారు.

### మెడికల్ కళాశాల, ఆసుపత్రి నిర్మిస్తే

# సీఎం రేవంత్‌రెడ్డిని ఘనంగా సన్మానిస్తాం

- గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి.
- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి
- 102 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ





కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 21): నియోజకవర్గం అభివృద్ధికై ప్రభుత్వంతో ప్రజలతో కలిసి పోరాడుతామని, అభివృద్ధి చేపడితే స్వాగతిస్తామని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం కందుకూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో 102 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మాజీ సీఎం కేసీఆర్ ప్రజాభీష్ట పథకాలను అమలు చేయడంతో దేశంలోనే ఆదర్శంగా నిలిచాయన్నారు. మిగతా 2లో

## మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్

– ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 21) : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ జయ శంకర్ సార్ అని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డులోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్‌తో పాటు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నో అవమానాలు, ఆటంకాలను తట్టుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మహోన్నతమైన వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం 1952లో ఉద్యమ భావజాలాన్ని వ్యాపింపజేయడంలో ప్రొఫెసర్ సేవలు మరువలేనివన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు రాజకీయ పార్టీలన్నింటిని ఒప్పించేందుకు ఆయన చేసిన కృషి అమోఘమన్నారు. ప్రొఫెసర్ ఆశయాల సాధనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజన్, కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మీనర్సింహా రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి అల్లాడ శేఖర్, మాజీ డైరెక్టర్ అందె జంగరాజ్, సుధాకర్, గోపాల్, ఆయా వార్డుల కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో జయశంకర్ సార్ వర్ధంతి

★ నివాళులు అర్పించిన ప్రజాప్రతినిధులు, నేతలు



తాండూరు,మేజర్‌న్యూస్(జూన్ 21):తాండూరు పట్టణంలో శనివారం నాడు ప్రొఫెస్సర్ జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నేతలు,ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. పట్టణంలోని ఇందిరాచౌక్‌లో గలా జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాన జనసామితి పార్టీ తాండూరు ఇంచార్జ్,మరియు మున్సిపల్ కౌన్సిలర్ ఐన సోమశేకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తెలంగాణ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరిగిందని,ముక్యంగా ఉద్యమకారులు పట్ల నిర్బంధ వైఖరి విధించి,ఉద్యమ ద్రోహులకు పదవులు ఇచ్చారని ఆయన ఆరోపించారు. జే.ఏ.సి సలహాదారుడు,విద్యావేత్తైన రంగారావు మాట్లాడుతూ.... దక్షిణ తెలంగాణ ప్రాంతానికి గత ప్రభుత్వం అన్యాయం చేసిందని, ఈ ప్రభుత్వం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యావంతుల వేదిక నాయకులు:పర్యాద రామకృష్ణ,లెక్చరర్స్ ఫోరమ్ నేత విరేశం,వివిధ ప్రజా సంఘాల నేతలు శ్రీనివాస్,సంజయ్ గౌడ్,మోదీన్,శ్రీనివాస్ తోపాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన రాజు గౌడ్,శ్రీనివాస్ చారి,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దీప నర్సింహులు,వివిధ పార్టీలకు చెందిన నేతలు విడివిడిగా జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ కె.నారాయణ రెడ్డి

- జిల్లా ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటాం
- జిల్లా కొత్త ఎస్పీ కె.నారాయణ రెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (జూన్21)ః వికారాబాద్ జిల్లా ఎస్పీగా కె.నారాయణ రెడ్డి శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయనకు జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి,డిటిసి అదనపు ఎస్పీ మురళీధర్ పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం తెలిపారు.అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం నారాయణ రెడ్డి తన సతీమణీతో కలిసి అనంతగిరిలోని శ్రీ అనంత పద్మనాభ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన ఎస్పీ కె.నారాయణ రెడ్డి మాట్లాడుతూ....జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘతం కలుగకుండా పని చేస్తామని తెలిపారు.నేరాలపైన ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తామని ఆయన పేర్కొన్నారు.జిల్లాలోని పోలీస్ అధికారులందరం 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజల సమస్యలను తెలుసుకుంటామన్నారు.ప్రజలకు ఏ సమస్య వచ్చిన పోలీస్ అధికారులను నేరుగా సంప్రదించవచ్చని ఆయన సూచించారు.గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల పైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. మిగతా 3లో

# సాదాసీదాగా సాగిన మండల సర్వసభ్య సమావేశం

▶▶ సమావేశంలో చేసిన తీర్మానలు అమలుకునోచుకోనప్పుడు వాటితో ప్రయోజనమేంటని నిలదీసిన ఎంపిటిసిలు

▶▶ మండలంలో నెలకొన్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చిన ప్రజాప్రతినిధులు ▶▶ గత ప్రభుత్వహాయంలో శిలాఫలకాలకే పరిమితమైన రహదారుల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేసేలా కాంగ్రెస్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వం కృషి : ఎంపిపి అనిత విజయ్





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 21): ఆమనగల్లు మండలపరిషత్ సమావేశభవనంలో శుక్రవారం ఎంపిపి అనితవిజయ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. ఈ సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 5మంది ఎంపిటిసిలు హాజరుకాగా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ, విద్యుత్ శాఖలపై సమీక్ష నిర్వహించారు. పలు విషయాలపై ప్రజా ప్రతినిధులు అధికారులు దృష్టికి తీసుకువచ్చిన అనంతరం ప్రతిమూడు నెలలకోమారు జరిగే మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిటిసి సభ్యులు లేవనెత్తిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపించాలని సభ దృష్టికి తీసుకువచ్చి తీర్మాణాలు చేసినా అవి పరిష్కారం కాకపోతే తీర్మాణాలతో ప్రయోజనమేంటని పలువురు సభ్యులు అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా పోలేపల్లి ఎంపిటిసి దోనాదుల కుమార్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అప్పటి కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మండలంలోని పిడబ్ల్యుడి రోడ్డు నుంచి మంగలికుంట తండా వరకు వయా పోలేపల్లి, అదే విధంగా పిడబ్ల్యుడి రోడ్డు నుండి పోలేపల్లి గేటు వయా సింగంపల్లి వరకు, ఆమంగల్ నుండి చారగొండ రోడ్డు పనులకు గాను నిధులు మంజూరు చేయించి టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు పని అప్పజెప్పినప్పటికి నేటికి పనులు ప్రారంభించలేదని మండల సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై ఎంపీపీ అనిత జోక్యం చేసుకుంటూ గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మండలానికి ఎటువంటి పనులు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పోలేపల్లి ఎంపిటిసి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ నేను అడిగిన ప్రశ్నకు సమాధానం ఇవ్వాలని బీటీ రోడ్డు పనులు ఎప్పుడు ప్రారంభిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో పోలేపల్లి గ్రామంలోనే సమస్యలు ఉన్నాయా, మండలంలోని మరే గ్రామంలో సమస్యలు లేవా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఇరువురు సద్దుమణి గారు అదేవిధంగా అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలోని పలు అంగన్వాడి సెంటర్లు పనిచేయడం లేదని సెంటర్లలో పిల్లలు లేకుండా ఉన్నట్టుగా టీచర్లు గుడ్లను పౌష్టిక ఆహారాన్ని ఎవరికిస్తున్నారో సభలో చెప్పాలని సిడిపిఓ రోజాను పలువురు సభ్యులు ప్రశ్నించారు. దీనికి సిడిపిఓ సమాధానం ఇస్తూ ఇలాంటి విషయాలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని సభ్యులకు సమాధానం ఇచ్చారు. అంగన్‌వాడి సెంటర్లలో గుడ్లు చిన్న సైజులో వస్తున్నాయని, పెద్ద సైజులో వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి ఎంపీపీ అనితలు కోరారు. ఈ విషయమై తాను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని సిడిపిఓ రోజా వివరించారు. అనంతరం పలు శాఖలపై చర్చించి సమావేశాన్ని ముగించారు. మరికొన్ని ఎజెండా అంశాలను ప్రస్తావించకుండానే వదిలివేశారు. ఇదిలా ఉండగా సర్వసభ్య సమావేశం ప్రారంభమై ముగింపు దశకు చేరుకున్న సమయంలో కొందరు పంచాయతి కార్యదర్శులు సమావేశానికి హాజరుకావడం గమనార్హం. అధికారులు, ఉద్యోగులంతా విధిగా సమయపాలన పాటించి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఈ సందర్భంగా పలువురు ఎంపిటిసిలు సభ దృష్టికి తెచ్చారు. అనంతరం తమ పాలకవర్గానికి ఈ జనరల్‌బాడీ సమావేశం చివరిది కావడంతో ఎంపిపి అనితవిజయ్ ఓకింత బావోద్వేగానికి గురై కంటనీరు పెట్టుకున్నారు. తమ పదవీకాలంలో సహకరించిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కుసుమమాధురి, మండల వ్యవసాయాధికారి అరుణకుమారి, ఎంఈఓ సర్దార్‌నాయక్, ఎంపిఓ శ్రీలత, పిఆర్ ఏఇ కృష్ణయ్య, ఏపిఎం మాధవరెడ్డి, సిడిపిఓ రోజా, వివిధ శాఖల అధికారులు గ్రామపంచాయతీల కార్యదర్శులు, వివిధ గ్రామాల ఎంపిటిసి నిట్ట మంగమ్మనారాయణ, సరితపంతూ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష లీకేజీ నిందితులను కఠినంగా శిక్షించాలి

– ఆమనగల్లు మండల కాంగ్రెస్ నాయకుల డిమాండ్



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 21): నీట్ పరీక్షల అవకతవకలపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జీతో సమగ్ర విచారణ జరిపించి విద్యార్థులందరికి న్యాయం చేయాలని ఆమనగల్లు మండల కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలో అవకతవకలపై ఏఐసీసీ, డీసీసీ పిలుపు మేరకు శుక్రవారం ఆమనగల్లు పట్టణంలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక శ్రీశైలం- హైద్రాబాద్ జాతీయ రహదారిపై రాజీవ్ గాంధీ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టి ఫ్లకార్డులను ప్రదర్శిస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు జగన్, మానయ్యలు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వదిలేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉదాసీనత వల్ల నీట్ పరీక్ష రాసిన 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ అంధకారమయ్యే పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. కుట్ర పూరితంగానే పరీక్ష కంటే ముందే పేపర్ లీకేజీలు అవుతున్నా కేంద్రం ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని వారు ప్రశ్నించారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి కారణమైన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే నీట్ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని జగన్, మానయ్యలు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మండ్లి రాములు, కాంగ్రెస్ నాయకులు పులికంటి మైసయ్య, , ఖాదర్ ఖాద్రి, అబ్దుల్ ఖాదర్, కరీం, కృష్ణ నాయక్, ఎంగలి ప్రసాద్, సురేష్ నాయక్, దేవరశెట్టి మహేష్, శేఖర్‌గౌడ్, కాలే మల్లయ్య, గాజుల సురేష్, వెంకటేష్, గాజుల శ్రీను, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొట్టిన టిప్పర్ – మహిళ మృతి

కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూన్ 21): కొత్తూర్ మండలం వై జంక్షన్ సమీపంలోని సిటీజన్ వేబ్రిడ్జి వద్ద శుక్రవారం బైక్‌ను టిప్పర్ ఢీకొట్టిన ఘటనలో మహిళ మృతిచెందినట్లు కొత్తూర్ సి.ఐ నర్సింహ్మారావు తెలిపారు. ప్రమాద సంఘటన గురించి ఆయన తెలిపిన వివరాల ప్రకారం కొత్తూర్ మండలం సిద్దాపూర్ గ్రామానికి చెందిన వస్పరి పర్వతాలు, అతని భార్య వస్పరి పద్మమ్మలు తమ ద్విచక్రవాహనంపై శుక్రవారం శంషాబాద్ వైపు వెళ్తుండగా కొత్తూర్ వై జంక్షన్ సమీపంలోని సిటీజన్ వే బ్రిడ్జీ వద్ద టిఎస్-07 యుఎల్ 1279 నెంబర్ గల టిప్పర్ అతివేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టడంతో బైక్‌పై ఉన్న పర్వతాలు స్వల్పగాయాలతో బయటపడగా పద్మమ్మ టిప్పర్ టైర్ల కిందపడడంతో ఆమె నడుము నుండి కాళ్ళ వరకు తీవ్ర రక్తగాయాలైనట్లు సి.ఐ తెలిపారు. వెంటనే పద్మమ్మను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆమె మృతిచెందినట్లు సి.ఐ వెల్లడించారు. ఈమేరకు మృతురాలి భర్త వస్పరి పర్వతాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## మెడికల్ కళాశాల, ఆసుపత్రి నిర్మిస్తే సీఎం రేవంత్‌రెడ్డిని ఘనంగా సన్మానిస్తాం

**మొదటిపేజీ తరువాయి...** ఆడబిడ్డల పెండ్లి తల్లిదండ్రులకు భారం పడకూడదని కేసీఆర్ కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ ద్వారా 1 లక్షల 116 సాయం అదించారని తెలిపారు. మహేశ్వరంలో గత ప్రభుత్వంలో 18 వేల మందికి కల్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను అందించామన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కల్యాణలక్ష్మీ ద్వారా 1 లక్ష రూపాయలు, తులం బంగారం ఇస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు పూర్తి కావస్తున్న నేటికి కార్యరూపం దాల్చలేదన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన కల్యాణ లక్ష్మీ లబ్దిదారులకు 1 తులం బంగారం ఇవ్వాలని కోరుతున్నామని తెలిపారు. ఆత్మగౌరవంగా ఉండాలని మానవీయకోణంలో మహిళలు నీళ్ల కోసం బిందె పట్టుకుని బయటకు వెళ్లవద్దని మిషన్ భగీరథతో ఇంటింటికి నల్లా కలెక్షన్ ద్వారా త్రాగు నీరు అందించారని, ప్రభుత్వ ఆసుపత్రి సాధరణ కాన్పు ద్వారా పుట్టిన ఆడ బిడ్డకు 13 వేలు, మగబిడ్డకు 12 వేలు అందించారని, కేసీఆర్ కిట్టు అందించారని వివరించారు. ఆడపిల్లలు చదువుకు దూరం కాకూడదని గురుకుల పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేశారన్నారు. రైతు బంధు, రైతు భీమా వంటి పథకాలు అందించార న్నారు.

★ మహేశ్వరం, ఇబ్రాహింపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల ప్రజలకు ఉపయోగంగా ఉంటుందనే ముఖ్య ఉద్దేశ్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు ఫార్మాసిటీ దగ్గరలో మెడికల్ కళాశాల, 4 వందల పడకల ఆసుపత్రిని మంజూరు చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ కళాశాలను మాత్రమే చేపడుతామని అంటున్నారని, మెడికల్ కళాశాలతో పాటు, ఆసుపత్రిని కూడా నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రభుత్వం ఒత్తిడి తీసుకరావాలని మన ప్రాంత అభివృద్ధి పాటు పడాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావాలన్నారు. ఎమ్మెల్యేగా ప్రజల తరుపున ప్రభుత్వం నిర్మాణం చేస్తే స్వాగతిస్తామన్నారు. నియోజకవర్గం ప్రజలతో కలిసి సీఎంకు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలుపుతామన్నారు. ఫార్మా సిటి రద్దు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుందని,తమ ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని, తమ పిల్లకు ఉద్యోగాలు వస్తాయని రైతులు తమ భూములు త్యాగం చేసారని అన్నారు.పార్మా సిటీలో భూములు కోల్పోయిన రైతులకు ఇళ్ల స్థలాలు కేటాయించామని వాటిని వెంటనే భూనిర్వాసితులకు చూపించాలని తహసీల్దాను ఆదేశించారు.ప్రాంతం శరవేగంగా అభివృద్ధి సాధిస్తుందని కందుకూరు వరకు మెట్రోను ఆమోదం తెలపడం జరిగిందని, వెంటనే ప్రారంభిచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న సబితారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.గోపాల్, ఎంపీపీ మంద జ్యోతిపాండు, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్, ఎంపీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, సురేష్, రాములు, ఇందిర దేవేందర్, నాయకులు లక్ష్మీనర్సింహరెడి, కాకి దశరథ, మేఘనాథ్‌రెడ్డి, దామోదర్ గౌడ్, చంద్రశేఖర్ గుప్త, సామ మహేందర్‌రెడ్డి, ఎండి అఫ్జల్‌బేగ్, పాండుగౌడ్, ఆనంద్, నరేందర్ గౌడ్ గోపాల్‌రెడ్డి, అశోక్ ముదిరాజ్, పొట్టి ఆనంద్, సామ ప్రకాష్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, బర్కం వెంకటేష్,సామయ్య, తాళ్ల కార్తిక్, బొక్క దీక్షిత్‌రెడ్డి,గోరెంకల రామకృష్ణ, ప్రశాంత్ చారీ, బి.నవీన్, వెంకటేష్,శివ ప్రసాద్ చారీ, లబ్దిదారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించాలి

మేయర్, డిప్యూటీ మేయర్‌లను కోరిన ప్రధాన ఉపాధ్యాయులు



గండిపేట్, మేజర్ న్యూస్ (జూన్ 21): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని మేయర్ లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు స్పష్టం చేశారు. శుక్రవారం కార్పోరేషన్‌లోని ప్రభుత్వ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు మేయర్, డిప్యూటీ మేయర్‌లను మర్యాదపూర్వకంగా కలిసి వారి వారి పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వివరించారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలలో స్కావెంజర్ ను నియమించి వారికి ఇచ్చేగౌరవ వేతనం ఇంతకు ముందుకంటే పెంచమని కోరారు. ఈ మేరకు వారు సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.. త్వరలో అన్నిపాఠశాలలు సందర్శించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ పోలీస్ అకాడమిలో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు



గండిపేట్, మేజర్ న్యూస్ (జూన్ 21): ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేస్తూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ జాయింట్ డైరెక్టర్ మురళీధర్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పోలీసు అకాడమీలో అకాడమీ డైరెక్టర్ ఆదేశాల మేరకు వేడుకలు నిర్వహించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధులు అకాడమీలో శిక్షణ పొందుతున్న 550 మంది ట్రైనీ ఎస్సైలు, ఉన్నతాధికారులు, సిబ్బందితో యోగా చేయించారు. ఈ కార్యక్రమంలో ఔట్‌డోర్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీరామ్ మూర్తి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి యోగా మాస్టర్ విశాల్, డిప్యూటీ డైరెక్టర్ తో పాటు ఏడి లు, డీఎస్పీ లు, ట్రైనీ ఎస్ ఐలు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ లార్డ్స్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 21): బడంగ్పేట్ లార్డ్స్ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవడం జరిగింది. శుక్రవారం నాడు జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప వైశ్య చైర్మన్ బైర్లు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... యోగా అనేది ఒక మతం కాదు ఇది ఆరోగ్యకరమైన శరీరంలోని ఆరోగ్యకరమైన మనసును లక్ష్యంగా చేసుకునే జీవన విధానం అని యోగా ప్రాముఖ్యత మరియు ప్రయోజనాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రామిడి సంతోష ఇన్చార్జి రేఖా సాగర్ ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ కె.నారాయణ రెడ్డి



కొత్త ఎస్పీకి స్వాగతం పలుకుతున్న ఎఎస్పీలు.

**మొదటిపేజీ తరువాయి...** జిల్లాలో ఎవ్వరు కూడా ముఖ్యంగా యువకులు గంజాయి లాంటి మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దన్నారు.గంజాయి అమ్మే వారిపైన నిఘా పెట్టి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైన గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు అమ్మే వ్యక్తుల గురించి గాని వ్యాపారం చేసే వ్యక్తుల గురించి గాని సమాచారం, అందిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.అనంతరం జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు ఎస్పీ నారాయణ రెడ్డిని మార్యదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి, వికారాబాద్, తాండూరు,పరిగి డీఎస్పీలు శ్రీనివాస్ రెడ్డి,బాలకృష్ణ రెడ్డి, కరుణాసాగర్ రెడ్డి,జిల్లా వర్టికల్ ఇంచార్జ్ డీఎస్పీ జానయ్య,ఏఆర్ డీఎస్పీ వీరేష్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు,ఆర్ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది,తదితరులున్నారు.

## యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి

### ఎస్ఐ అన్వేష్ రెడ్డి



నూతన సీఎస్పీ ప్రారంభిస్తున్న ఎస్ఐ.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 21):యువత స్వయ ఉపాధితో అభివృద్ధి చెందాలని ఎస్ఐ అన్వేష్ రెడ్డి, ఎస్బిఐ జనరల్ మేనేజర్ శ్రీధర్ పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని పిరంపల్లి గ్రామంలో నూతన సీఎస్పీ పాయింట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ... ప్రజలు నూతన సీఎస్పి పాయింట్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజల ఆర్థిక లావాదేవీలు సి ఎస్ పి పాయింట్ ద్వారా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాధిక సోమలింగం, స్థానిక నాయకులు మురళి, నిర్వాహకురాలు స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక, శారీరక ఆరోగ్యానికి యోగా ఎంత దోహదపడుతుంది

### పరిగి సబ్ జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్



పరిగి సబ్ జైలులో యోగా చేస్తున్న దృశ్యం.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (జూన్21): మానసిక, శారీరక ఆరోగ్యా నికి యోగా ఎంత దోహదపడుతుం దని పరిగి సబ్ జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్ తెలిపారు.అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వికారాబాద్ జిల్లా పరిగి సబ్ జైలు నందు జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఖైదీలు మరియు సిబ్బందితో కలిసి యోగ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మానసిక, శారీరక ఆరోగ్యానికి యోగా ఎంత దోహదపడుతుం దని, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను పొందవచ్చు అన్నారు. యోగాసనాలు శరీరంలోని అన్ని అవయవాలను ఉత్తేజిత పరుస్తాయని అప్పుడు శరీరంలో రోగ నిరోధక శక్తి పెరిగే శరీరం రోగాల బారిన పడకుండా ఉంటుందని అన్నారు. జైలులో ఖైదీలు ప్రతిరోజు ఉదయం సాయంత్రం యోగా చేస్తారని ఇదే అలవాటు ను వారు జైలు నుండి విడుదల అయిన తర్వాత కూడా కొనసాగించడం వలన ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది సుధాకర్, విశ్వనాథరావు, పరమయ్య హరికృష్ణ పాల్గొన్నారు.

# యోగా తనువు మనస్సును ఏకం చేసే సాధనం



శామీర్పేట, మేజర్ న్యూస్ (జూన్ 21):యోగ అనేది ఒక వ్యాయామం కాదు అది తనువును, మనస్సును ఏకంచేసే సాధనమని సిహెచ్ ప్రశాంతి అన్నారు. శుక్రవారం శామీర్పేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ, పీజీ కళాశాల (జగద్గిరిగుట్ట)లో ప్రిన్సిపాల్ డాక్టర్. ఇష్రత్ ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు యోగాసనాలను వివరించడానికి కన్హ శాంతివనం నుంచి ప్రశాంతి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రశాంతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిత్యం యోగా నిర్వహిస్తే వారు ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. యోగ రోజు చేస్తే ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత నెలకొంటుందని చెప్పారు. విద్యార్థులు ప్రతిరోజు యోగా చేస్తే వారి ఆలోచన విధానం దెబ్బతినకుండా చదువుపై దృష్టి సారించవచ్చన్నారు. ప్రతిరోజు యోగా, ధ్యానం చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ లోని ఐటీ బాలికల ఎన్ సీ సీ కోఆర్డినేటర్ స్రవంతి, గురుకుల కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**విజ్ఞాన భారతిలో యోగా దినోత్సవం....**

తూముకుంటలోని విజ్ఞాన భారతి పాఠశాలలో ప్రిన్సిపల్ జంగారెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి



యోగా చేశారు. కరస్పాండెంట్ హనుమంత్ రెడ్డి యోగాతో కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ప్రతిరోజు సమయం కేటాయించి యోగా చేయాలని విద్యార్థులకు సూచిం చారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**తుర్కపల్లిలో....** శామీర్పేట మండలంలోని తుర్కపల్లిలోని సెయింట్ మేరీస్ సెంట్రల్ స్కూల్లో ప్రపంచ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హై స్కూల్ విద్యార్థులు యోగ చేసి చూపించి అబ్బురపరిచారు, ప్రైమరీ విద్యార్థులు యోగా అని ఆంగ్లపదాల ఆకృతిలో కూర్చొని ప్రదర్శనలు చేశారు. పాఠశాల విద్యార్థులు అందరూ కలిసి యోగా యొక్క సింబల్ ఆకారంలో కూర్చొని అందరిని ఆకర్షించారు. పాఠశాల కరస్పాండెంట్ ఏళ్ళ వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ యోగా మానవ జీవితంలో ఎంతో ముఖ్యమైనదని, యోగా చేయడం వల్ల విద్యార్థులలో మేధాశక్తి పెరుగుతుందని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ అన్వర్, స్కూలు ఇంచార్జ్ గ్రేస్ మేడం, గౌసియా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## విద్యుత్ ఘాతానికి గుర్రై గేదె మృతి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 21):విద్యుత్ ఘాతానికి గుర్రై గేదె మృతి చెందిన సంఘటన కుల్కచర్ల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. కుల్కచర్ల గ్రామానికి చెందిన కాటన్ పల్లి రాములు రోజు మాదిరిగానే తన గేదెను పొలంలో మేత మేసేందుకు వదిలిపెట్టాడు కాగా రోజు మాదిరిగానే మేత మెసేజ్ ఎందుకు వెళ్లిన గేదె పక్కనే ఉన్న విద్యుత్ ఘాతానికి గుర్రై అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో రైతు కాటన్ పల్లి రాములు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సుమారు గేదె విలువ రూ.70 వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో యోగాసనాలు వేస్తున్న యువకులు, విద్యార్థులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 21): అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో యువకులు, విద్యార్థులు వివిధ రకాల యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు యోగా ప్రాముఖ్యతపై వివరించారు. ప్రతీ రోజు యోగా సాధన చేయడంతో మానసికంగా, శారీరకంగా ఎంతో ధృఢంగా ఉంటారని తెలిపారు.

## యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

- రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు నూలి శుభప్రద్ పటేల్
- అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న శుభ ప్రద్ పటేల్



జిమ్లో యోగా చేస్తున్న శుభప్రద్పటేల్.

వికారాబాద్,మేజర్న్యూస్(జూన్21):ఆరోగ్యం కోసం యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని వికారాబాద్ లోని ఇమ్రాన్ జిమ్ లో ఆయన సూర్య నమస్కారాలు, యోగా ఆసనాలు చేశారు. యోగా చేసి అందరిని ఉత్సహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి రోజు యోగా అలవాటు చేసుకుంటే విజయాలన్నీ చేకూరుతాయన్నారు. ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆర్యోగంతోపాటు మనసిక ప్రశాంతత ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిమ్ ట్రైనర్ ఇమ్రాన్, సుజీత్, చంద్రకాంత్, పద్మాకర్. ప్రవీణ్, విష్ణు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసీ అందించిన ఎమ్మెల్యే



బషీరాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 21): అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బషీరాబాద్ మండలం కంసాన్ పల్లి గ్రామానికి చెందిన ఈడిగి రాములు గౌడ్ కు రూ.2,50,000 ఎల్ఓసీ మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు చెక్కును తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అందజేశారు. పేదలు అనారోగ్యం బారిన పడితే కార్పొరేట్ వైద్యం చేయించుకునే పరిస్థితి లేక ఇబ్బందులు పడుతున్న వారికి ప్రభుత్వం ఆదుకుని కార్పొరేట్ వైద్యం చేయించుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి (ఎల్ఓసీ) అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన వేణు పట్వారి



బషీరాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 21): బషీరాబాద్ మండలం పరిధిలోని నవంద్గి గ్రామంలో కుర్వ శానప్ప గత కొంతకలంగా అనారోగ్యం తో బాధపడుతూ నిన్న సాయంత్రం మరణించారు విషయం తెలుసుకున్న నవంద్గి గ్రామ యువనాయ కుడు వేణు పట్వారీ వారి కుటుంబానికి రూ. 5,000 ఆర్థిక సహాయం అందించారు వారి వెంట గ్రామపెద్దలు యువకులు తదితరులు ఉన్నారు.

సూర్య

శనివారం
22 జూన్ 2024

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : తూళ్ల వీరేందర్‌గౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 21): యోగాతో సంపూర్ణమైన ఆరోగ్యం ఉంటామని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని మన్సాన్‌పల్లి చౌరస్తాలో జిల్లా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు టి యాధిష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరేందర్‌గౌడ్ మాట్లాడుతూ....మనిషి శరీరాన్ని రోగాలకు దూరం చేసేది యోగాని,మానసిక,శారీరక పటిష్టత యోగాతో సాధ్యమని,మనకున్న సమయంలో ప్రతిరోజూ కొంత సమయం యోగకు కేటాయించుకొని, మానసిక ఒత్తిడిని తగ్గించుకొని ఆరోగ్యవంతమైన జీవితం అనుభవించాలని అన్నారు..చిన్న,పెద్ద,ప్రతి ఒక్కరూ పలు యోగ ఆసనాలు చేయడం వల్ల మన శరీరానికి శక్తి రావడమే కాకుండా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. యోగా ద్వారా సంపూర్ణమైన ఆరోగ్యం సంరక్షణ ఏకాగ్రత పెరిగేకొద్ది ఎక్కువ జ్ఞానాన్ని ఆర్జించవచ్చని అది మనస్సును,ఆత్మను,శరీరాన్ని ఏకం చేసే మహోన్నతన సాధనం అని అందరూ ప్రతి రోజు ఈయొక్క యోగా ఆసనాలు అలవాటు చేసుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సిద్దోజీ మాధవ చారి, జాతీయ కిసాన్ మోర్చా నాయకులు బస్వ పాపయ్య గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి ,జిల్లా కార్యదర్శి యాదయ్య గౌడ్, ఎంపీటీసీలు కుండె వెంకటేశ్ ,పోతర్ల సుదర్శన్ యాదవ్ ,మాజీ సర్పంచ్‌లు శంకర్, శ్రీనివాస్, రఘుపతి గౌడ్ ,బీజేపీ సీనియర్ నాయకులు , యువ మోర్చా నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్య-వైద్యం ప్రభుత్వాలు అమలు చెయ్యాలి : చిల్కమర్రి నర్సింహ్మా

శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 21) : తెలంగాణ రాష్ట్రంలో భారతదేశ వ్యాప్తంగా వున్న విధ్యా వ్యవస్థపై తెలంగాణ రాష్ట్ర ఎస్సీఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు చిల్కమర్రి నర్సింహ్మా తనదైన శైలిలో స్పందించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెభైఐదు ఏళ్లు గడుస్తున్నా... ఇప్పటికీ ప్రజలు దారిధ్యరేఖకు దిగున వున్నారంటే అది కేంద్రరాష్ట్ర ప్రభూత్వాలకు సిగ్గుచేటన్నారు. అంతర్జాతీయ స్థాయిలో అత్యంత దనవంతమై దేశం అని దేశవిదేశాల్లో మన పాలకులు ఊదర గొతున్నారు. ఇప్పటికీ పౌరసరఫరాల శాఖ తెల్ల రేసన్ కార్డు వ్యవస్థతో నిత్యావసర సరుకులు ప్రభూత్వం అందిస్తుదంటే మనం ఎక్కడున్నామో మన ఆర్ధిక స్థితిగతులు ఎలావున్నాయో తెలుస్తుదన్నారు. నేడు దేశంలో విధ్యా వ్యవస్థ పూర్తిగా కార్పోరేటు చేతులోకి వెళ్లిపోయింది. సామాన్యునిని విధ్య ఒక అందని ద్రాక్షలా మారిపోతుంది. ప్రభూత్వ పాఠశాలలు వున్నా అందులో మౌళిక సదుపాయాలు, బోధనా వ్యవస్థ ప్రైవేటు కార్పోరేటుతో పోటీపడలేక పోవడం ప్రభూత్వాలకు సిగ్గుచేటన్నారు. విధ్య పౌరులందరికీ ప్రాధమి హక్కు అదికూడా పేదలకు అందకుండ చేస్తుంది గత ప్రధమాన ప్రభూత్వాల తప్పిదమేన్నారు. ప్రభూత్వ పాఠశాలల్లో బీఈడీతో అర్హులైన ఉపాధ్యాయ వ్యవస్థ వున్నా... ఎందుకు నాణ్యమైన విధ్య అందించలేక పోతున్నారో ప్రభూత్వాలు గమనించాలి. విధ్యారంగంలో ప్రైవేటు బాగస్వామ్యాలను రద్దు చేయాలి అప్పుడు విధ్యావస్థ అందరికీ సమానంగా అందుతుదన్నారు. కేజీ నుంచి 12వ తరగతి వరకు ప్రైవేటుకు తావులేకుండ ప్రభూత్వ అదీనంలో నడిపించాలి. ప్రభూత్వ పాఠశాలలో టీచర్ల పిల్లలు, గ్రామ వార్డు స్థాయి నుండి దేశాధ్యక్షుల, ప్రభూత్వ అధికారుల పిలలు ప్రభూత్వ పాఠశాలల్లో చదవాలన్న కఠిన చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభూత్వాలు అమలు చేయ్యాలి. విధ్యా వ్యవస్థలో ప్రభూత్వ పెట్టుబడులు ఉపసంహరించుకోవాలి. ప్రైవేటు కార్పోరేటు పాఠశాలల యాజ మాన్యాలు విధ్యార్ధుల తల్లిదండ్రుల నుండి డొనేష్లు, ఫీజులనీ, పుస్తకాలనీ జలగలలాగ రక్తన్ని పీల్చుకుని తాగుతున్నారు. ప్రభూత్వ పాఠశాలల్లో లక్షలకు లక్షలు జీతాలు తీసుకుంటు వారి పిల్లలను పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కార్పోరేటు పాఠవాలల్లో చేర్పిస్తారు. ఇదెక్కడి న్యాయం? ఈ పోటీ ప్రపంచంలో తమ పిల్లలు ఎక్కడ వెనక పడుతారోనని ఎంతకష్టమైనా ప్రైవేటు స్కూలకు తమ పిల్లను పంపిస్తున్నారు సామాన్యులు. దేశ ప్రజలకు నేడు ఉచాలు అవసరం లేదు కేవలం విధ్యా-వైధ్యం మాత్రమే ప్రభూత్వాలు ఉచితంగా తారతమ్యం లేకుండా అందించాలి. దయచేసి భారత ప్రభూత్వంగానీ తెలంగాణ ప్రభూతంగానీ ప్రైవేటు దోపిడీనీ కఠిన నిబందనలతో నియంత్రించి 2005 విధ్యా హక్కు చట్టం ప్రకారం 25 శాతం ప్రైవేటు రంగంలో పేద విధ్యార్ధులకు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అతింగా ప్రభూత్వాలకు మనవి చేయునది ఏమనగా 12వ తరగతి వరకు ప్రభూత్వ అదీనంలోనే విధ్యవ్యవస్థ నడిచే విధంగా తక్షణం చర్యలు తీసుకోవాలని చిల్కమర్రి నర్సింహా డిమాండ్ చేశారు.



# మండలాభివృద్ధికి కృషి : సునితాఆంధ్యానాయక్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 21): మండలాభివృద్ధికి కృషి చేస్తామని ఇంచార్జీ ఎంపీపీ సునితాఆంధ్యానాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని కేసి తండా గ్రామంలో అంగన్వాడి, డ్వాక్రా భవనాలకు ప్రహారి గోడ బాత్ రూమ్ నిర్మాణాలకు మండల నిధులు 4.5లక్షల రూపాయాలతో పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిడిపివో. ,ప్రత్యేక అధికారి రోహిత్,మాజీ ఎంపీటీసీ భద్రునాయక్ మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్ ,మాజీ వార్డ్ మెంబర్ స్వరూప రవీందర్ నాయక్ ,రాము నాయక్ ,డాక్యా,రాంచందర్ ,రెడ్డియా , శంకర్ నాయక్ , రాము నాయక్ , రెద్య నాయక్,రాజు ,రవి, చంద్రియ, అంగన్వాడి టీచర్ జ్యోతి సెక్రటరీ మనోజ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : ఎంపీడీవో బాల శంకర్



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 21) : ప్రతి ఒక్కరూ యోగా చేస్తూ ఆహారపు అలవాట్లు మార్చుకుంటే సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చని ఎంపీడీవో బాల శంకర్ అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యోగా ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. నేటి యాంత్రిక జీవితంలో మనిషి ఎన్నో ఒత్తిళ్లకు గురై శారీరక, మానసిక వ్యాధులకు లోనవుతున్నాడని అన్నారు. యోగాను జీవితంలో ఒక భాగం చేసుకుంటే వ్యాధుల బారిన పడకుండ ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో తేజ్‌సింగ్, జీవ వైవిద్య మండలి జిల్లా కోఆర్డినేటర్ మనోహర్, ప్రధానోపాద్యాయులు నారాయణ రెడ్డి, ఎనర్జీ ఎస్ ఈసి విమల, టెక్నికల్ అసిస్టెంట్ మహేష్, పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, ఉపా. ద్యాయులు సలీం, జగన్, రాజమల్లయ్య, తుల్జారాం, నారాయణ రెడ్డి, కేశవ రావు, మాజీ కోఆప్షన్ సభ్యులు అశ్వాల బాల్‌రాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో లేగదూడ మృతి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 21): పశువుల షెడ్డులో కట్టేసి వుంచిన లేగదూడపై శుక్రవారం ఉదయం కుక్కలు దాడిచేసి హతమార్చినట్టు మాడ్గుల మండల కేంద్రానికి చెందిన పాడిరైతు జింకల లింగం వివరించాడు. తన పొలానికి సమీపంలోని పౌల్ట్రీ ఫారాల్లో మృతిచెందిన కోళ్ళతో పాటు వ్యర్ధాలను బహిరంగప్రదేశాల్లో పడవేయడంతో వాటికి అలవాటుపడ్డ కుక్కలు తరుచూ గొర్రెలు, మేకలతో పాటు లేగదూడలపై దాడిచేసి హతమార్చుతున్నట్లు, గతంలో ఓ రైతుకు చెందిన గొర్రెలను కుక్కలు హతమార్చినట్లు ఆయన వివరించారు. వ్యర్ధాలను బహిరంగప్రదేశాల్లో పడవేయవద్దని పౌల్ట్రీ ఫారాల నిర్వాహకులకు తెలిపినా పట్టించుకోవడం లేదని, తగిన చర్యలు చేపట్టి జీవాలు, పశువులు, లేగదూడలను సంరక్షించేలా చూడాలని కోరుతూ శుక్రవారం మాడ్గుల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసినట్లు బాధిత రైతు తెలిపారు.

# శ్రీనికేతన్ హైస్కూల్‌లో ప్రపంచ యోగా దినోత్సవం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 21): మండల కేంద్రం లోని శ్రీనికేతన్ హైస్కూల్‌లో ప్రపంచ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. యోగా దినోత్సవం సంద ర్భంగా విద్యార్ధులతో యోగా ఆసనాలు వేయించారు. అనం తరం ప్రిన్సిపల్ మట్ట శారద యోగ ప్రాముఖ్యతను విద్యార్ధులకు వివరిస్తూ.... యోగ సర్వరోగ నివారిణి, ప్రతి నిత్యం యోగ అభ్యాసనం చేయాలని, విద్యార్థులలో ఏకగ్రత, జ్ఞాపకశక్తి అలవడుతాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలోయోగా దినోత్సవం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 21): మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీ అక్షర స్కూల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ కందడి శ్రీరామ్ మాట్లాడుతూ...యోగా అంటే వ్యాయామ సాధనల సమాహారాల ఆధ్యాత్మిక రూపం అని,ఇది హిందూత్వ అధ్యాత్మిక సాధనలలో ఒక భాగం అని, మోక్షసాధనలో భాగమైన ధ్యానం అంతఃదృష్టి, పరమానంద ప్రాప్తి లాంటి అధ్యాత్మిక పరమైన సాధనలకు పునాదనీ, దీనిని సాధన చేసే వాళ్ళను యోగులు అంటారనీ, వీరు సాధారణ సంఘ జీవితానికి దూరంగా మునులు సన్యాసులవలె అడవులలో ఆశ్రమ జీవితం గడుపుతూ సాధన శిక్షణ లాంటివి నిర్వహిస్తుంటారనిఅన్నారు.. ధ్యానయోగం ఆధ్యాత్మిక సాధనకు మానసిక ఆరోగ్యానికి చక్కగా తోడ్పడుతుందనీ హఠయోగములో భాగమైన శారీరకమైన ఆసనాలు శరీరారోగ్యానికి తోడ్పడి ఔషధాల వాడకాన్ని తగ్గించి దేహధారుడ్యాన్ని, ముఖ వర్చస్సుని ఇనుమడింప చేస్తుందనీ విద్యార్థులు అందరూ కూడా యోగాను అలవర్చుకోవాలని విద్యార్థులకు హిత బోధ చేశారు..ఈ కార్యక్రమంలో మహేశ్వరం నగర కార్యదర్శి జేమల్ పూర్ రాఘవేంద్ర, టౌన్ జాయింట్ సెక్రెటరీ రాజేష్, కార్యకర్తలు యశ్వంత్, దుర్గా ,ధనుష్, స్కూల్ ప్రిన్సిపల్, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల దందాను అరికట్టాలి

**– ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు పెంటనోళ్ళ రవికుమార్ మాదిగ**



నందిగామ, మేజర్‌న్యూస్ (జూన్ 21): గ్రామీణ ప్రాంతాల్లో కార్పొరెట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలు ఫీజుల దోపిడితో పాటు పాఠశాలల్లోనే పాఠ్యపుస్తకాలను విక్రయిస్తూ పేద, మధ్యతరగతి వర్గాల తల్లిదండ్రులను నిలువుదోపిడి చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు పెంటనోళ్ళ రవికుమార్ మాదిగ ఆరోపించారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు డొనేషన్లు, అడ్మిషన్లు, స్టేషనరీ పేరా అధిక ధరలకు పాఠ్యపుస్తకాలను విక్రయిస్తూ మోసం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు నందిగామ మండల కేంద్రంలో శుక్రవారం రవికుమార్ మాదిగ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్న ప్రైవేటు పాఠశాల యజమాన్యంపై రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. పేదలను దోపిడికి గురి చేస్తున్న ఆయా పాఠశాలల గుర్తింపును రద్దుచేసి, యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలను పాటించని పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని రవికుమార్ మాదిగ డిమాండ్ చేశారు.

# కేజీబీవీ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

## ఎంఈఓ చంద్రప్ప



కేజీబీవీ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎంఈఓ చంద్రప్ప.

కోటపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 21):మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు కంప్యూటర్ పట్ల అవగాహన కల్పించేందుకు శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు మహా అద్భుతమని మండల ఎంఈఓ చంద్రప్ప కొనియాడారు. శుక్రవారం కోటపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలకు శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 9 డెల్ కంపెనీ లాప్టాప్‌లను అందించడం జరిగింది. సందర్భాన్ని పురస్కరించు కొని శుక్రవారం కేజీబీవీ పాఠశాలలో ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్ ను మండల ఎంఈఓ చంద్రప్ప పాఠశాల ప్రిన్సిపల్ పల్లవి రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డెల్ కంపెనీ టీం ప్రవీణ్, శిక్షణ ఫౌండేషన్ టీం కాశీనాథ్, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఎస్సీ బాలుర వసతిగృహ ప్రవేశలకై ఆహ్వానం

## వసతి గృహ సంక్షేమ అధికారి గోవింద్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జూన్ 21)ః 2024 -25 సంవత్సరానికి గాను మూడవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు ఎస్సీ వసతి గృహాలలో ప్రవేశాలకు చేర్చుకొనుటకు దరఖాస్తు చేసుకోవాలని వసతి గృహ సంక్షేమ అధికారి గోవింద్ తెలిపారు. తాండూరు నియోజకవర్గంలోని మూడవ తరగతి నుండి పదవ తరగతి చదివే నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వసతి గృహంలో చేరిన విద్యార్థులకు.నాలుగు జతల డ్రెస్స్ లు, స్కూల్ బ్యాగ్, బెడ్ షీట్, కార్పెట్, స్కూల్ షూజ్, స్పోర్ట్స్ షూ.. నోట్ బుక్స్ తో పాటు ప్రతినెల 62 రూపాయలు కాస్మోటిక్స్ కాస్మోటిక్ ఖర్చులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇతర వివరాల కొరకై ఈ సెల్ ఫోన్ నెంబర్ 9000865106 సంప్రదించాలన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (జూన్ 21)ః యోగాతో మనిషికి సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సిరిగిరిపేట్ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం మధుసూధన్రెడ్డి అన్నారు. అంత ర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించారు.యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగా చేయండి.. ఆరోగ్యంగా ఉండండి

- అనేక వ్యాధులకు శాశ్వత పరిష్కారం యోగ
- రోగ నిరోధక శక్తి పెరుగుదలకు ప్రధానాస్త్రం యోగా
- ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా



యాలాల మేజర్ న్యూస్ (జూన్ 21)ః మండల కేంద్రంలో పతంజలి సేవాసమితి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ మండల వారి సౌజన్యంతో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు,యోగాతో ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఎంపీపీ శ్రీ బాలేశ్వర్ గుప్తా అన్నారు. ఈ కార్యక్రమంలో వక్తగా ప్యాట నారాయణరెడ్డి,విచ్చేసి యోగ ప్రాముఖ్యని వివరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ బాలేశ్వర గుప్త మాటా ్లడుతూ.... ప్రపంచవ్యాప్తంగా యోగ దినోత్సవం జరుపుకున్నప్పటికీ భారతదేశం లో యోగాకు భారత ప్రధాని నరేంద్ర మోడీ చాలా విశిష్ట స్థానాన్ని ఇచ్చారన్నారు. యోగ ముఖ్య శిక్షకులుగా విచ్చేసిన అర్జున్ రెడ్డి అమూల్యమైన సలహాలలో సూచనలను మనకు అందించడమే కాకుండా చక్కని యోగాసనాలను మనకు పరిచయం చేసినందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. సంపూర్ణ ఆరోగ్యం వైపు ఒక శక్తివంతమైన అడుగు యోగా మాత్రమేనన్నారు. భౌతిక శరీరాన్ని మాత్రమే కాకుండా మనసును ఆత్మను కూడా పెంపొందించే అభ్యాసం యోగాకు మాత్రమే ఉందన్నారు. శారీరక ఒత్తిడి తగ్గించి,మానసిక ధైర్యాన్ని పెంచడం ఒక యోగాకు మాత్రమే సాధ్యమన్నారు.మన దైనందిన జీవితంలో ఆరోగ్యం,సమతుల్యత ఉండాలంటే యోగాను నిత్యజీవితంలో ఒక భాగంగా చేసుకోవాలన్నారు.అనేక వ్యాధులకు శాశ్వత పరిష్కారంగా ఎంతోమంది వైద్య నిపుణులు ప్రపంచవ్యాప్తంగా యోగాకు ఒక విశిష్ట స్థానాన్ని ఇచ్చారన్నారు.మన జీవిత కాలంలో ఉరుకుల పరుగుల మయంతో వ్యక్తిగత, వృత్తిపరమైన ఒత్తిడి మధ్య మానసికంగా,శారీరకంగా అనేక ఇబ్బందులను పడుతున్నామన్నారు. వాటన్నింటికీ చెక్ పెట్టాలంటే యోగా చేయడం ఒకటే మార్గమన్నారు. మానసిక శారీరక ప్రశాంతతకు చక్కని ఔషధం యోగ అంటూ నిపుణులు శాస్త్రీయంగా నిరూపించడం జరిగిందన్నారు.వక్త ప్యాట నారాయణరెడ్డి మాట్లాడుతూ...కఠిన ఆసనాల జోలికి వెళ్లొద్దుయోగా అభ్యాసనం ఎప్పుడూ ప్రకృతికి దగ్గరగా ఉండడం ద్వారా మంచి ఫలితాలనిస్తుందన్నారు. ఎంచుకున్న స్థలం ఎత్తు పళ్లాలు లేకుండా సమాంతరంగా ఉండాలన్నారు.స్థిరంగా ఒక భంగిమలో కూర్చోవాలన్నారు. మంచి వాతావరణం,వెలుతురు, గాలి వచ్చేలా ఉన్న స్థలాన్ని ఎంచుకోవాలన్నారు.శక్తికి మించిన వ్యాయమాలు చేయకుండా కొద్ది కొద్దిగా సాధన చేస్తూ ఉండాలన్నారు.యోగాతో మానసిక ప్రశాంతత యోగా మనలోని బద్ధకాన్ని తొలగిస్తుందన్నారు. సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతుందన్నారు. ప్రతిరోజూ యోగా చేస్తున్నా. యోగాతో మానసికంగా ప్రశాంతత కలుగుతుం దన్నారు. ఆరోగ్యం, ఏకాగ్రత, మంచి వ్యక్తిత్వ నిర్మాణం, శాంతియుత స్వభావంతో ఉండగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ రవీందర్,నాయకులు ఆకుల బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల





సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ మంజుల

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 21)ః సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల అన్నారు. శుక్రవారం మున్సిపల్ మరియు మెడికల్ డిపార్ట్మెంట్లు సంయుక్తంగా సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వర్షాకాలం ప్రారంభం అయినందున మున్సిపల్ అధికారులు, సిబ్బంది సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. సీజనల్ వ్యాధుల నివారణకై కృషి చేయాలని తెలిపారు. ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలలో ఎలాంటి చెత్తాచెదారం, మురుగునీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకునేలా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పట్టణంలో ఎక్కడ చెత్త చెదారం నిల్వ ఉండకుండా, మురుగు కాలువలు క్లీన్ చేస్తూ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ జవాన్లకు సూచించారు. డెంగ్యూ, మలేరియా లాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆర్పిలు ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీంద్ర యాదవ్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ నిఖిల్, డాక్టర్ కృప, సబ్ యూనిట్ ఆఫీసర్ ప్రకాష్, ఇంచార్జ్ ఎస్సై యేసుదాసు, మెడికల్ అధికారులు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆర్పిలు, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

## పల్లవి మోడల్ స్కూల్ బోడుప్పల్ ప్రిన్సిపాల్ తనూజ వెల్లడి



మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 21)ః యోగ సర్వజనుల సంపూర్ణ ఆరోగ్యానికి, జ్ఞాన వృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని పల్లవి మోడల్ స్కూల్ బోడుప్పల్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ తనూజ పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఈషా ఫౌండేషన్ సహకారంతో పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనాది నుంచి పరంపరగా వస్తున్న యోగాను ఆచరించి ప్రతి ఒక్కరూ పూర్ణ ఆరోగ్యం, ఆయుష్షుతో జీవించేందుకు మన పూర్వులు అందించిన మహత్తర కానుక అని వివరించారు.



నేటి ఉరుకులు, పరుగుల యాంత్రిక యుగంలో యోగ ఆచరణతో ఒత్తిడి, డిప్రెషన్, మానసిక రుగ్మతలు రూపుమాపే అమోఘమైన దివ్యౌషదం యోగ అన్నారు. యోగ ఆచరణ వల్ల ఏకాగ్రత, జ్ఞానం, విషయ పరిజ్ఞానం, క్రమశిక్షణ, మనోవికాసం కలుగుతాయని తెలిపారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా చక్కని ఆరోగ్యంతో ఎదగాలంటే, ఉన్నతిని సాదించాలంటే యోగ అభ్యాసం తప్పనిసరని అన్నారు. యోగ ఆచరణ వల్ల విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి, పురోగతిని సాదించగలుగుతారని చెప్పారు. ప్రస్తుత సమాజంలో శారీరక శ్రమ లేని కారణంగా ఊబకాయం, అదిక బరువు అనూహ్యంగా పెరిగిపోతూ అనేక అనర్థాలకు దారి తీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ పాఠశాలలో క్లాసులు ప్రారంభానికి తొలుత 21 రోజుల పాటు యోగ, ధ్యానంపై తర్ఫీదునిచ్చే కార్యక్రమం ఏర్పాటుకు నిశ్చయించినట్లు తెలిపారు. నిత్య యోగ సాధనతో విద్యార్థుల్లో చక్కటి ఆరోగ్యం, జ్ఞాన సంపద పెంపొందేందుకు ఆస్కారముంటుందని తెలిపారు. విద్యార్థులు పలువురు యోగాకు సంబందించిన సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఈషా ఫౌండేషన్ ప్రతినిధుల సూచనలతో యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నీట్ గ్రేస్ మార్కులు రద్దు చేయడం కాదు, పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలి

- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.శంకర్
- ఎన్.టి.ఎ ను రద్దు చేయాలి, ప్రస్తుతం ఉన్న వారిని ఎన్.టి.ఎ. బాధ్యతల నుండి తప్పించాలి
- ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్ డిమాండ్
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, నిరసన







ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (జూన్ 21): దేశంలో నీట్ పరీక్ష గందరగోళం పై కేంద్రం గ్రేస్ మార్కులును పోందిన వారి మార్కులు మాత్రమే రద్దు చేసి జూన్ 23న రీ -ఎగ్జామ్ నిర్వహించి, జూన్ 30న ఫలితాలు ఇస్తామని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలుపడం కాదని ,అసలు పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ అనంతరం నిరసన సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.శంకర్ మాట్లడుతూ నీట్ పరీక్ష లీకేజీపై కేంద్రం స్పందించకుండా,ఎవరైతే గ్రేస్ మార్కులు పోందారో వారి స్కోర్ కార్డులు రద్దు చేసి ,వారికి మళ్ళీ రీ -ఎగ్జామ్ నిర్వహించడం అంటే నీట్ అవకతవకలు ప్రక్కదారి పట్టించడమే అని వారు అన్నారు. దీని వల్లన నీట్ ర్యాంకులు తారుమారు అయ్యి గందరగోళం ఎర్పడుతుందని తెలిపారు.నీట్ పరీక్షపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయకుండా ,ఎన్.టి.ఎ ఎకపక్షంగా వ్యవరిస్తుందని అన్నారు. పరీక్ష కంటే ముందు రోజు బీహార్ రాష్ట్రంలో పాట్నాలో 13మందిని పేపర్ లీకేజీ విషయంలో అరెస్టు చేశారని,హర్యానాలో కూడా ఒకే సీరియల్ నెంబర్ కల్గిన ఎనిమిది మంది విద్యార్థులకు టాప్ ర్యాంకులు వచ్చాయని, రాజస్థాన్,గుజరాత్ రాష్ట్రలలో కూడా ఇలాంటి లీకేజీ అంశాలు ముందుకోచ్చాయని వాటిపై విచారణ జరపకుండా కేవలం గ్రేస్ మార్కులు మాత్రమే రద్దు చేసి రీ ఎగ్జామ్ పెట్టడం అంటే నీట్ అవకతవకలు ప్రక్కన పెట్టి విస్మరించడం అవుతుంది అని తెలిపారు. కేంద్రం, బిజెపి పాలిత రాష్ట్రలలో మాత్రమే నీట్ ర్యాంకులు, పేపర్ లీకేజీ ఆరోపణలు ఉన్నాయని వాటిపై తక్షణమే విచారణ జరిపించాలని సుప్రీంకోర్టు నేతృత్వంలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రీ– ఎగ్జామ్ నిర్వహించి, ఎన్.టి.ఎ.ను రద్దు చేసి. విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రస్తుతం ఉన్న ఎన్.టి.ఎ.చైర్మన్, డైరెక్టర్లను తప్పించాలని వారిపై సిబిఐ విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ. డివిజన్ కార్యదర్శి తరంగ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చరణ్, డివిజన్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్, లక్ష్మణ్ , అభిలాష్ , నాయకులు రాజేష్ ,మధు, వినోద్ యశ్వంత్ ,విక్కీ, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ కాలేజ్ యాజమాన్యం నిర్లక్ష్యమే విద్యార్థి మృతికి కారణం

**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి. శివకుమార్**




తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (జూన్ 21) : మున్సిపాలిటీ పరిధిలోని కోహెడ నారాయణ జూనియర్ కాలేజ్ లో కరెంట్ షాక్ తో మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.శివకుమార్ పేర్కొన్నారు.శుక్రవారం అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) రంగారెడ్డి జిల్లా సమితి ఆధ్వర్యంలో నారాయణ జూనియర్ కాలేజ్ లో కరెంట్ షాక్ తో మృతి చెందిన ఇంటర్ ఫస్టియర్ విద్యార్థి గిరీష్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని కోహెడ బ్రాంచ్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.శివకుమార్, గ్యార క్రాంతి మాట్లాడుతూ విద్యార్థి చనిపోవడానికి నారాయణ కాలేజ్ యాజమాన్యం నిర్లక్ష్యమే ప్రధాన కారణమన్నారు.బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని,50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.ఇలాంటి కార్పొరేట్ స్కూల్, కాలేజీలు విచ్చలవిడిగా పెరుగుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని, లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులకు మాత్రం ఎలాంటి భద్రత ఇవ్వని కార్పోరేట్ కళాశాలలను వెంటనే సీజ్ చేయాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వంశివర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్, జిల్లా నాయకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక స్థలం అక్రమంగా రిజిస్ట్రేషన్

**తమకు న్యాయం చేయాలని అధికారుల వద్ద నిరసన వ్యక్తం చేసిన కొజ్జాగూడ గ్రామస్తులు**



శంకరపల్లి మేజర్ న్యూస్( జూన్ 21) స్మశాన వాటిక స్థలాన్ని కొనుగోలు చేసిన వ్యక్తిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని శంకర్పల్లి మండల పరిధిలోని కొజ్జాగూడ గ్రామస్తులు అన్నారు. శంకరపల్లి మండలం ఎలివర్తి అనుబంధ గ్రామమైన కొజ్జాగూడ గ్రామంలో శుక్రవారం రోజున స్మశాన వాటిక వద్ద గ్రామస్తులు నిరసన తెలిపారు. గతంలో వేణుగోపాల్ దొర అనే వ్యక్తి తమ గ్రామానికి స్మశాన వాటికకు 60 నెంబర్ 85 లో 1.16 ఎక్కడ ఉన్నావ్ తమ గ్రామానికి ఇచ్చారని వారు తెలిపారు. కానీ దొన్నాడ నరసింహులు అనే వ్యక్తి ఇటీవల ఈ భూమిని కొనుగోలు చేశాడని, తాము వందలు పెట్టుకునే స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నరసింహులకు తరుణ్ కుమార్ అనే వ్యక్తి ఈ భూమి రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారని, తరుణ్ కుమార్ అనే వ్యక్తి తమకు తెలియదని అన్నారు. గత 70, 80 సంవత్సరాల క్రితం వేణుగోపాలరావు మరణించగా, ఇప్పుడు ధరణిలో వేణుగోపాలరావు పేరున భూమి రావడం ఏంటని అనుమానం వ్యక్తం చేశారు. తమకు బొందలు పెట్టుకునే వీలు లేకుండా కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు విచారణ చేసి తమకు న్యాయం చేయాలని గ్రామస్తులు అధికారులు కోరారు.

## యాచారంలో అంగన్వాడి టీచర్స్‌కు శిక్షణ తరగతులు ప్రారంభం



యాచారం మేజర్ న్యూస్ ( జూన్ 21): యాచారం మండల కేంద్రంలో రైతు వేదిక ప్రాంగణంలో అంగన్వాడి టీచర్లకు మూడు రోజులు శిక్షణ తరగతులను యాచారం ఎంపీపీ కొప్పు సుకన్యభాష ప్రారంభించారు. శుక్రవారం అనంతరం ఆమె మాట్లాడుతూ... ఈ శిక్షణ శిబిరంలో మూడు రోజులు పాటు విద్యార్థుల (చిన్న పిల్లలు) కు ఎడ్యుకేషన్ ఎలా మోటివేషన్ చేయాలని , మరియు గ్రామంలో విద్యార్థు తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాలను ఎలా సద్వినియం చేసుకోవాలని కోసమే ఈ శిక్షణ శిబిరం ఉంటుందని తెలియజేశారు. ప్రైమరీ నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇబ్రహీంపట్నం ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా ఏర్పాటు చేయునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య. ఇబ్రహీంపట్నం ఐసిడిసి శాంతి శ్రీ, సూపర్వైజర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కంఠమహేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 21): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కంఠమహేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే సుమారు 20లక్షల రూపాయల వ్యయంతో ఆలయ నిర్మాణం, గోపుర నిర్మాణం తుదిదశకు చేరగా మరో పదిలక్షల రూపాయలతో ఆలయ నిర్మాణ పనులు పూర్తవుతాయని గౌడ సంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం గౌడసంక్షేమసంఘం నాయకులు యాచారపు రాములుగౌడ్, యాచారపు శ్రీనుగౌడ్, రాములుగౌడ్, కిష్టయ్యగౌడ్, బాలయ్యగౌడ్‌లతో కలిసి గౌడసంఘం కోశాధికారి దండు శేఖర్‌గౌడ్ కంఠమహేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యతగా, త్వరితగతిన పూర్తిచేయాలని నిర్మాణకాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థినీ పైచదువులకు సియా ఫౌండేషన్ రూ.30వేల ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 21): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన సయ్యద్ సమీనా పదవతరగతి వార్షిక పరీక్షల్లో ఉత్త మ ప్రతిభను చూపి 9.7 జి.పి.ఏ సాధించింది. ఈ మేరకు నిరుపేద కుటుంబానికి చెందిన సమీరా ఉన్నతచదువులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుసుకున్న కల్వకుర్తి సియా ఫౌండేషన్ చైర్మన్ సయ్యద్ అంజాద్ ఆమెకు అండగా నిలిచేందుకు ముందుకువచ్చి శుక్రవారం ఫౌండేషన్ తరపున 30వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు మైనార్టీ నాయకులు హఫీజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ మక్బూల్, సియా ఫౌండేషన్ కమిటీ సభ్యులు జిలాని, శ్రీనివాస్‌రెడ్డి, శానవాజ్ ఖాన్, ఇంత్యాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు.

## చందన్ వెళ్ళి, హైతాబాద్ గ్రామాలలో వ్యర్థ పదార్థాల నిర్వహణపై అవగాహన

**- యు డబ్లు ఎచ్ ఆర్గనైజేషన్ సంస్థ నిర్వహణ**



షాబాద్ మేజర్ న్యూస్ (జూన్21):షాబాద్ మండలంలోని చందన్ వెల్లి, హైతాబాద్ గ్రామాలలో యు డబ్లు ఎచ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కంప్రెస్సివ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రాజెక్టు వారు గ్రామ ప్రజలకు వ్యర్థ పదార్థాల నిర్వహణ అవగాహనను కల్పించడం జరిగింది. దీనిలో భాగంగా గ్రామ ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త వేరు చేయాలని, ప్లాస్టిక్ ని ఉపయోగించకూడదని పెద్ద ఎత్తున నినాదాలు పలుకుతూ ర్యాలీ చేశారు. దీనికి ప్రత్యేక అతిథిగా యు డబ్లు ఎచ్ ఆర్గనైజేషన్ సి ఇ ఓ రేఖ శ్రీనివాసన్ పాల్గొనడం జరిగింది. మరియు కంప్రెస్సివ్ కమ్యూనిటీ డెవలప్ ప్రాజెక్టు మేనేజర్ రాములు, ప్రాజెక్టు బృందం, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటయ్య, ఎస్ హెచ్ జి గ్రూపు వివో అనసూయమ్మ గారు , ఆకృతి ప్రాజెక్టు ఫీల్డ్ ఆఫీసర్ బిక్షపతి ,గ్రామ సెక్రెటరీ తదితరులు ఈ ప్రోగ్రాం లో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. అదేవిధంగా షాబాద్ మండలంలో యు ఎం ఎచ్ ఆధ్వర్యంలో ఉన్న ఆకృతి ప్రాజెక్టు పాఠశాలలను సి ఇ ఓ రేఖ శ్రీనివాసన్, ప్రాజెక్టు తరుపున ఇచ్చిన ప్రొజెక్టర్, ఐ ఎఎల్ పి లైబ్రరీ, ఎస్ టి ఇ ఎం లైబ్రరీ , టి ఎల్ ఏం ఏ విధంగా ఉపయోగపడుతుందో పరిశీలించడం జరిగింది.

## మానసిక ఒత్తిడిని దూరం చేసే ఆయుధం యోగా



షాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 21) : షాబాద్ మండల కేంద్రంలోని హోలీ స్పిరిట్ పాఠశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సంగీత మాట్లాడుతూ...మానసిక ఒత్తిడిని తగ్గించే అవకాశం యోగాకు మాత్రమే ఉందని,శారీరక,మానసిక ఆరోగ్యం కోసం యోగా ఉపయోగ పడుతుందని అన్నారు.విద్యార్థులు ప్రతీ ఒక్కరు అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇతర ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాలాభివృద్ధికి జిల్లా పరిషత్ నుండి పూర్తి సహకారం ఉంటుంది

## – జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి



శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 21) : గ్రామాలాభివృద్ధికి జిల్లా పరిషత్ నుండి తన సహకారం ఎప్పుడు ఉంటుందని జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ప్రతాప్ సింగారంలోని దాదాపు 50 లక్షల జడ్పి నిధులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరమతులు, రైతు వేధిక వద్ద మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ వద్ద వంట గంది మరియు టాయిలెట్స్ బ్లాక్ నిర్మాణానికి, రెండవ వార్డులో భూగర్భ డ్రైనేజీ, 8వ వార్డులో అంగన్ వాడి కేంద్రం, తేజశ్వి హోమ్స్‌లో కమ్యునిటీ భవన నిర్మాణానికి శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డిలతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ మేరకు చైర్మన్ మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలకు ఇప్పటికే పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. తను ప్రాతినిధ్యం వహిస్తున్న మండలాభివృద్ధి జిల్లా పరిషత్ నిధుల కేటాయింపులో తగిన ప్రాధాన్యద ఉంటుందని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రణాళిక బద్దంగా అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గీతారెడ్డి, స్థానిక ఎంపీటీసీ మలిపెద్ది వెంకట్ రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కవిత యాదవ్, కంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె రాజేష్, మాజీ ఎంపీటీసీ బాషగళ్ల సంజయ్, మాజీ ఉపసర్పంచ్ అబేద భేగం, గ్రామ శాఖ అధ్యక్షుడు కొరుబోతు చంద్రమౌళి, నాయకులు బద్దం కుమార్, కందుల కుమార్, ప్రభాకర్ గౌడ్, బాషగళ్ల విజయ్, దేరంగుల బాలరాజ్, శివ, కొరుబోతు మల్లేష్, సిద్దగోని నర్సింహా గౌడ్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవితమంతా ప్రజల కోసం అర్పించిన

# త్యాగశీలి ప్రొఫెసర్ జయశంకర్ సార్

## – ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 21) : జీవితమంతా ప్రజల కోసమే దార పోసి ప్రజల కోసం ఆర్పించిన త్యాగశీలి మహోన్నతుడు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అన్ని ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి పేర్కోన్నారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారంలో శుక్రవారం జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి స్దానిక మాజీ సర్పంచ్ కొంతం వెంకట్‌రెడ్డితో కలసి పూలమాల వేసి నివాళుల అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్ధి దశలోనే తిరుగుబాటు గళమెత్తారని, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్పూర్తి ప్రధాత ప్రోఫెసర్ జయశంకర్ సార్ చూపిన మార్గం చిరస్మరణీయం అని తెలిపారు. అహింసా యత్మకంగా తెలంగాణా కోసం పోరాడిన మహాయోధుడు జయశంకర్ సార్ అన్ని ప్రతి ఒక్కరు ఆయన అడుగు జాడల్లో నడువాలని సూచించారు. జయశంకర్ సార్ సేవలు చిరస్మరణీయమని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారి పవన్ రెడ్డి, బస్వరాజ్ గౌడ్, పెద్ది స్నేహ, శంకర్ ముదిరాజ్, దినేష్, కాసుల వెంకటేష్ గౌడ్, మహేష్, పవన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఎంతో దోహదం

### పాఠశాలల్లో విద్యార్థులతో యోగాభ్యాసనం



శ్రీ నేతాజీ విద్యాభవన్‌లో యోగా దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 21): శారీరకంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఎంతో దోహదపడుతుందని కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ కాన్వెంట్, శ్రీ నేతాజీ విద్యాభవన్ పాఠశాలల ప్రిన్సిపాల్‌లు డివి.నరేశ్ రాజ్, జె.వంశీ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా పాఠశాలల్లో యోగా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులతో యోగా అభ్యాసనం చేయించారు. విద్యార్థులు వివిధ రకాల యోగాసనాలు వేసి ఆకట్టుకున్నారు. విద్యార్థుల్లో ఏకాగ్రతను పెంపొందించేందుకు యోగా ఎంతో దోహదపడుతుందని తెలిపారు. అదే విధంగా నవీన ఆదర్శ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు జయశంకర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు, శకుంతల, మీరాజ్ బేగం, సనాబేగం, అరుణజ్యోతి, సంగీత, నాజియా, ఫాతీమా, జనార్ధన్, గౌసియా తదితరులు పాల్గొన్నారు.



## యోగాతో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు

### గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రావు



యోగా చేస్తున్న దృశ్యం.

బంట్వారం, మేజరన్యూస్ (జూన్ 21)ః యోగాతో శారీరక మానసిక ఆధ్యాత్మిక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని శుక్రవారం బంటారం మండల పరిధిలోని సల్బత్తాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు తెలిపారు. యోగా పై అవగాహన పెంచుకోవడం కోసమే ప్రతి ఒక్కరూ ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకుంటున్నారని అన్నారు. యోగ అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని శ్వాస వ్యాయమాలతో కూడుకొని మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని,ఆందోళనలను తగ్గించి వారిని నిరాశ నిస్పృహల నుండి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడుతుందని యోగా గురువులు చెప్పిన మాట అని గుర్తు చేశారు. స్వయానా వెంకటేశ్వరరావు యోగా మాస్టర్ కావడంతో విద్యార్థులకు యోగా పై పలు సూచనలు, ఆసనాలు ప్రత్యక్షంగా చూపించారు. విద్యార్థులలో మానసిక స్థైర్యాన్ని పెంపొందించడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికుమార్, ప్రసాద్, నాగజ్యోతి, వెంకటేశం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధిగా రంగుల శంకర్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 21)ః బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధిగా రంగుల శంకర్ నియమితులయ్యా రు. రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్, ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్‌ల చేతుల మీదుగా ఆయన నియామకపు పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రంగుల శంకర్ మాట్లాడుతూ... ఓబీసీ అభ్యున్నతికి, అభివృద్ధికి, పార్టీ భలోపితానికి తన వంతు కృషి చేస్తానన్నారు.అలాగే తనకు ఈ పదవి రావడానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్: లక్ష్మణ్, మల్కాజగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ రామ్ చందర్ రావు, మేడ్చల్ జిల్లా బి.జె.పి అధ్యక్షులు పట్లోల విక్రమ్ రెడ్డి, అలాగే రాష్ట్ర, జిల్లా పార్టీ, ఓబీసీ నాయకులకు రంగుల శంకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మానసిక ప్రశాంతతకు యోగ దివ్య ఔషధం

### మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీదేవి



పూడూరు మేజర్ న్యూస్ (జూన్ 21)ః యోగాతో మానసిక ప్రశాంతత తో పాటు ఏకాగ్రత పెరుగుతుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎన్కేపల్లి ఆదర్శ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు -విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ.. ప్రతిరోజు యోగా చేయడంతో శారీరకంగానూ మానసికంగానూ ఆరోగ్యంగానూ ఉండేందుకు దోహదపడుతుందని అన్నారు. విద్యార్థులు యోగా చేయడం వల్ల శక్తివంతంగా తయారై ఆటలలోను పరీక్షల్లోనూ బాగా రాణించే అవకాశం ఉందని అన్నారు. క్రమం తప్పకుం డా యోగా చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పొలాలకు పయనమే ఏరువాక

### మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 21)ః ఏరువాకతో వ్యవసాయ పనుల ప్రారంభం అని దోమ మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య లు అన్నారు. దోమ మండల కేంద్రంలో ఏరువాక ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఉదయం పశువులకు పూజలు ఏడలు సమర్పించి మధ్యాహ్నం నుండి పశువులకు రంగులు పూస్తు సాయంత్రం ట్రాక్టర్ లతొ హనుమాను ఆలయాల చుట్టూ రైతులు ప్రదక్షణలు చేశారు రంగు రంగుల బెలున్లతో ట్రాక్టర్ లను అలంకరించారు. ట్రాక్టర్ ర్యాలీని కేకే కట్ చేసి ప్రారంభించారు.పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పథకం ప్రకారమే 6 ఏళ్ల బాలుడి కిడ్నాప్

**● 24 గంటలలోనే కిడ్నాప్ కేసును చేదించిన పహాడీ షరీఫ్ పోలీసులు ● నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలింపు ● బాలుడిని తల్లికి అప్పగించిన పోలీసులు**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 21):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో 6 ఏళ్ల బాలుడి కిడ్నాప్ కేసును పహాడి షరీఫ్ పోలీసులు 24 గంటలలో చేదించారు.బాలుడి ఇంటి పక్కనే ఉంటున్న వరుసకు మేనమామ సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో తన పథకం ప్రకారమే బాలుడిని కిడ్నాప్ చేశాడన్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పహాడి షరీఫ్ పోలీసులు బాలుడి కేసు ఛేదించి కిడ్నాపర్లను పట్టుకున్నారు.బాలుడిని సురక్షితంగా తల్లి వద్దకు చేర్చారు.శుక్రవారం ఈ కేసు కు సంబంధించిన వివరాలనుపహాడి షరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి,ఎస్సై శ్రీనివాస్ వెల్లడించారు.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ ప్రభుత్వ పాఠశాల దగ్గర నివాసముండే ఏదుల తిరుపతమ్మకు 9 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఆమెకు 6 సంవత్సరాల కుమారుడు,ఒక అమ్మాయి ఉన్నారు. ఆమె గత కొంతకాలంగా తన భర్తతో విడిపోయి తన పిల్లలను చూసుకుంటుంది. ఈనెల 19న సుమారు 7 గంటల సమయంలో ఆమె కుమారుడు సాయి అలియాస్ చిన్ను వయస్సు 6 సంవత్సరాలు. ఇంటి ముందు ఆడుకుంటూ ఉన్నాడు.కొంత సమయం తర్వాత తన కొడుకు సాయి బయట కనిపించలేదు. దీంతో ఆందోళన చెందిన తిరుపతమ్మ తన కుమారుడి గురించి పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఫిర్యాదు అందుకున్న ఎస్సై శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ గురువారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే ఇన్స్పెక్టర్ స్పందించి బాలుడి అదృశ్యం సీరియస్ గా తీసుకొని 4 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు ఆధారంగా కిడ్నాపర్లను పట్టుకున్నారు.అయితే బాలుడిని కిడ్నాప్ చేసింది వరుసకు మేనమామే నని పోలీసులు నిర్ధారించారు. ఉత్తరప్రదేశ్ కు చెందిన అర్జున్ కుమార్ వయస్సు 20 సంవత్సరాలు. తన జీవనోపాధి కోసం ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం నుంచి శ్రీరామ కాలనీలో నివాసముంటున్న అతని మేనమామ బర్మా ప్రేమ్ కుమార్ ఇంటికి వచ్చాడు. అర్జున్ కుమార్ ఎలాంటి పని చేయకుండా ఇంట్లో ఉంటున్నాడని గమనించిన అతని మేనమామ పని నిమిత్తం గచ్చిబౌలిలోని డీమార్ట్ లో స్వీపర్గా చేర్చాడు. స్వీపర్గా పని చేయడం ఇష్టం లేని అర్జున్ కుమార్ తన బంధువు ప్రేమ్ కుమార్ ఇంటికి వెళ్లి అక్కడే ఉంటున్నాడు. నిందితుడు ఉద్యోగం మానేయడంతో విలాసవంతమైన జీవితం గడపడానికి తప్పుడు మార్గంలో సులభంగా డబ్బులు సంపాదించాలనే పథకం వేశాడు. ఈనెల 19న తన మేనమామ ఇంటి పక్కనే ఉన్న వరుసకు మేనల్లుడు అయ్యే సాయి అలియాస్ చిన్నును కిడ్నాప్ చేసి సులభంగా డబ్బు సంపాదించాలని పథకం వేశాడు. పథకంలో భాగంగా చిన్నూను కిడ్నాప్ చేసి పార్ది వాడలోని పొదల్లో అతని నిర్బంధంలో ఉంచాడు. పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడు పార్థివాడకు బాలుడిని తీసుకొని వెళ్తున్న దృశ్యాలతో పార్థివాడకు చేరుకున్నారు. పార్దివాడ చుట్టుపక్కల ప్రాంతాలలో వెతకగా నిందితుడుతో పాటు తప్పిపోయిన బాలుడు పొదల్లో కనిపించారు.ఆపై పోలీసు బృందం తప్పిపోయిన బాలుడిని సురక్షితంగా రక్షించి నిందితులను పట్టుకుని తదుపరి చర్యల కోసం పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. తప్పు పోయిన బాలుడిని నిందితులు ఒక రోజుకు పైగా పొదల్లో బంధించారు. బాలుడిని సురక్షితంగా తన తల్లి వద్దకు చేర్చారు. పథకం అమలు సమయానికి పహాడీ షరీఫ్ పోలీసులు ప్రణాళికను విఫలం చేసి నిందితుడిని అరెస్టు చేశారు.బాలుడిని క్షేమంగా రక్షించి, నిందితుడిని అరెస్టు చేసిన పోలీసు బృందాన్ని, క్రైమ్ టీమ్ సభ్యులందరినీ మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా డిసిపి సునీత రెడ్డి మాట్లాడుతూ.తల్లిదండ్రులు పిల్లలను ఇంటి వెలపల వదిలి వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా అపరిచితులు, అనుమానితుల కదలికలను గమనిస్తే డయల్ 100 కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని కోరారు.

# ఎల్ఓసిలు అందజేసిన స్పీకర్





ఎల్ఓసిలు అందజేస్తున్న స్పీకర్ ప్రసాద్ కుమార్.

వికారాబాద్,మేజర్న్యూస్(జూన్21):అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కోట్ పల్లి మండలం ఎన్నారం గ్రామానికి చెందిన జి.రామయ్యకు చికిత్స నిమిత్తం (సిఎంఆర్ఎఫ్) ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద వారి కుటుంబ సభ్యునికి రూ.1,10,000 విలువ గల ఎల్ఓసిని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అందజేశారు.అదే విధంగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మొహ్మద్ ఇక్బాల్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) క్రింద చికిత్స నిమిత్తం రూ.1,10,000 ఎల్ఓసిని అందజేశారు.

## తాండూరు అభివృద్ధి నిధుల కోసం మంత్రులను కలిసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**★అధిక నిధులు ఇచ్చి అభివృద్ధికి సహకరించండి**

**★తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి**



డిప్యూటీ సీఎం ను కలిసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

తాండూరు,మేజర్న్యూస్(జూన్ 21):తాండూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం నిధులు ఇచ్చి సహకరించాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి శుక్ర వారం నాడు ఉప ముఖ్యమంత్రి తోపాటు పలువురు మంత్రులను కలిసి కోరారు.హైద్రాబాద్ నగరంలోని వివిధ చోట్ల ఉన్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తోపాటు మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు,పొన్నం ప్రభాకర్ లను కలిసి నిధులు ఇవ్వాలని కోరారు.ఇందుకు గాను డిప్యూటీ సీఎం తోపాటు పలువురు మంత్రులు సానుకూలంగా స్పందించారు.తాండూరు నియోజకవర్గం బషీరాబాద్లో జూనియర్ కాలేజ్ ఏర్పటుకు మరియు అధ్యాపకుల నియామకం కోసం ఇచ్చిన ప్రతిపాదనలను ఉన్నత విద్యామండలి ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం ను కుడా కలిసి వివరించారు.తాండూరు ప్రాంతం బాగా వెనుకబడి ఉన్నదని,అందుకుగాను అదనపు నిధులు మంజూరు చేసి సహకరించాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కోరారు.

# మనసిక ప్రశాంతతకు, ఆరోగ్యానికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుంది

**వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి**

వికారాబాద్,మేజర్న్యూస్(జూన్21):మనసిక ప్రశాంతతకు,ఆరోగ్యానికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం కోర్టు ఆవరణలో జాతీయ యోగ దినోత్సవం పురోస్కరించుకుని యోగ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యోగా రోజు చేయడం వలన మసనిక ప్రశాంతతే కాకుండా ఆరోగ్యానికి యోగ చాలా మేలు చేస్తుందన్నారు. మనిషి యొక్క శరీరములో ప్రతి భాగము పనిచేయుటకు ఉపయోగ పడుతుందని ఆయన తెలిపారు.ఈ యోగ వలన రక్త ప్రసరణ పెరుగుదల మనిషి ఆరోగ్యము మెరుగుగా ఉంటుందని, రోజు యోగ చేయడము వలన బాడీలో నొప్పులు తగ్గడము ఎప్పుడు మనిషి ఉల్లాసంగా ఉండేందుకు యోగ చాలా ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి చంద్రకిశోర్, సీనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి డి.బి శీతల్, ప్రిన్సిపాల్ జూనియర్ న్యాయమూర్తి శ్రీకాంత్,అదనపు జూనియర్ న్యాయమూర్తి శృతి దూత, బార్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి వెంకటేష్, న్యాయవా దులు కమల్ రెడ్డి,యాదవ్ రెడ్డి, బస్వరాజ్ పటేల్, నాగరాజు,జగన్, రమేష్ గౌడ్, మోహన్ రాథోడ్, టి.వెంకటేష్, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



కోర్టు ఆవరణలో యోగా చేస్తున్న న్యాయమూర్తులు.

# నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై విచారణ జరిపి, మళ్లీ పరీక్ష నిర్వహించాలి

**– షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

షాద్నగర్, మేజర్న్యూస్ (జూన్ 21) : దేశ వ్యాప్తంగా వైద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన నీట్ పరీక్షల్లో పేపర్ లీకేజీపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని, తిరిగి మళ్లీ పరీక్షలు నిర్వహించాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ..

నీట్ లీకేజీకి పాల్పడిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. రూ.32 లక్షలకు నీట్ పరీక్ష పత్రాలను అమ్మడం వైద్య విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటమేనని ఆయన వాపోయారు.

మే 5న నిర్వహించిన ఈ పరీక్షకు లక్షలాది మంది విద్యార్థులు హాజరైయ్యారని అన్నారు. విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని, వారికి న్యాయం చేసే దిశగా మరోసారి నీట్ పరీక్షలను నిర్వహించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రశ్నాపత్రాల లీకేజీల కారణంగా ఎంతో కష్టపడి చదువుతున్న విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, బాల్రాజ్గౌడ్, చెంది తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు అందె మోహన్, ముభారక్ అలీ, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

# యోగా అందరికీ ఆరోగ్య ప్రదాయని

**చిన జీయర్ స్వామీ**



శంషాబాద్, మేజర్న్యూస్ (జూన్ 21) : ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకుని ముచ్చింతల్ శ్రీరాంనగర్ చినజీయర్ ఆశ్రమం సమతామూర్తి రామనుజుల విగ్రహం మందు అంగరంగవైభవంగా యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన జీయర్ స్వామీ పాల్గొని అందరితో సూర్య నమస్కారాలు యోగా ఆసనాలు వేయించారు. యోగా అందరి ఆరోగ్యాన్ని మెరుగు పరిచి మానసిక ఉల్లాసాన్ని అందిస్తుదని అన్నారు.



# ప్రపంచానికి ఇచ్చిన విలువైన కానుక యోగా

● యోగాతో మానసిక ప్రశాంతత

● జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రఘు నాథ స్వామి

● కలెక్టరేట్‌లో ఘనంగా యోగ దినోత్సవం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 21)ః ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలందరి సంపూర్ణమైన ఆరోగ్యం కోసం భారత దేశ ప్రాచీన వారసత్వం ఇచ్చిన విలువైన కానుక యోగా అని, యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం, ప్రశాంత జీవనంతో ఆరోగ్యం పై పట్టు సాధించవచ్చని మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్:టి.రఘు నాథ స్వామి అన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా యంత్రాంగం సమన్వయంతో.. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్: టి. రఘు నాథ స్వామి మాట్లాడుతూ... ఆరోగ్యం శ్రేయస్సు మరియు యోగా అభ్యాసాన్ని పెంపొందించడం, శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సుకు యోగా ఒక మార్గం మరియు ఆరోగ్యకరమైన జీవితం కోసం జీవనశైలి మార్పు కోసం మన రోజువారీ జీవితంలో యోగాను అంతర్భాగంగా స్వీకరించాలని ప్రజలందరినీ కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రామ్ మోహన్, జిల్లా ప్రోగ్రామ్ అధికారులుడాక్టర్. సంధ్యా రాణి, డాక్టర్. సరస్వతి, డాక్టర్. గీతా ప్రసాద్, మంజుల రాజేశ్వర్ రెడ్డి, ఆయుష్ శాఖ డా.ఎ.జంగయ్య, ఘట్‌కేసర్, ఖిట్టై ,డా.వి.రాజ్యలక్ష్మి, బాలానగర్ డా.జి.భాను రేఖ, కీసర డాక్టర్ విజయ రాణి, పిడికేయోగా శిక్షకురాలు డా.డి.అనూషా రాణి,వైద్య మరియు ఆరోగ్య శాఖలో ని అన్ని పీహెచ్ఎన్ లు,సూపర్‌వైజర్లు, ఆశలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రేణుక ఎల్లమ్మకు బోనం, నైవేధ్యాల సమర్పణ



తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 21)ః తెలంగాణ-కర్ణాటక సరిహద్దులోని తాండూరు మండలం కోత్లాపూర్ గ్రామ శివారులో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు శుక్రవారంతో ముగిసాయి. గత నెల మే 23న జాతర ఉత్సవాలు ప్రారంభ మ్యాయి.జాతర ఉత్సవాల్లో నాలుగు మంగళ వారాలు,ఐదు శుక్రవారాలు భక్తులతో కిటకిటలాడాయి.తాండూ రు ప్రాంతాంలోని ఆయా గ్రామాల ప్రజలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ నెల 7న నిర్వహించిన రథోత్సవంతో పాటు షీడే కార్యక్రమం భక్తులను ఎంత గానో ఆకట్టుకుంది. భక్తులు వర్షానికి కూడా లెక్క చేయ కుండా జాతర ఉత్సవాల్లో భక్తులు పాల్గొన్నారు. శుక్రవా రం అఖరు రోజు జాతర కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు బోనాలతో ఆలయం చుట్టు ప్రదక్షణలు చేసి ఆ తర్వాత నైవేద్యం సమర్పించారు. నెల రోజు ల పాటు జరిగిన జాతర ఉత్సవా ల్లో ఆలయ ఈవో శేఖర్ గౌడ్తో పాటు మాజీ ఆలయ కమిటీ చైర్మన్ సందీప్‌రెడ్డి, నవీన్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, సాయిలు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

● ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

● తూతూమంత్రంగా సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 21)ః
ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు అందుబాటులో ఉండి కృషి చేయాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో అధికారులు ఒకరి వెంట ఒకరు వచ్చి తమ నివేదికలు చదివి మమ అనిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ.. మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామన్నారు. సమస్యలు పలుమార్లు సభ దృష్టికి తెచ్చినా పరిష్కారం కావడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యమ్మహరిశ్చందర్, జెడ్పీటీసీ రాందాస్ నాయక్, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, వైస్ ఎంపీపీ రాజశేఖర్ గౌడ్, అధికారులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

# బాలికలను వేధిస్తే కఠిన చర్యలు

## కరన్‌కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి



మాడల్ స్కూల్లో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్ఐ విఠల్‌రెడ్డి

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (జూన్ 21)ః విద్యార్థులకు ఏదైన అపదవస్తే 100కు డయల్ చేయాలని కరన్కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి అన్నారు. శుక్రవారం జినుగుర్తి గేటు సమీపంలో ఉన్న తెలంగాణ మాడల్ స్కూల్లో పోలీస్ కళాజాత బృందంతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లా డుతూ.... బాలికలను ఎవరైన వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. బాలికలకు ఏదైన అపదవస్తే 100కు ఫోన్ చేస్తే వెంటనే స్పందిస్తామని పేర్కొన్నా రు. గ్రామాల్లో ఎవరైన బాల్య వివాహాలు చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కష్టపడి చదవి తల్లిదండ్రులకుమంచి పేరు తీసుకరవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రకాష్ గౌడ్, వైస్ ప్రిన్సిపల్ నర్సిములు, కళాజాత బృందం ఇన్చార్జీ అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 21)ః ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి రెండవ సంవత్సరం చదువుతున్నటువంటి విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను ప్రిన్సిపల్ శ్రీమతి మంజుల చేతుల మీదుగా అందించడం జరిగింది. సుమారు 1500 నుండి 2000 రూపాయలు విలువ చేసే పుస్తకాలను విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది అదేవిధంగా కళాశాల నందు ఉత్తమమైనటువంటి విద్యను కూడా అందించడం జరుగుతుంది సకల సదుపాయాలు ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ మొదటి సంవత్సరంకు సంబంధించి అడ్మిషన్లు కొనసాగుతున్నాయి కావున పరిసర ప్రాంతంలోని 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు అందరూ ఈ సదుపాయాలను ఉపయోగించుకోని వారి యొక్క ఉన్నతికి బాటలు వేసుకోవాలని ప్రిన్సిపల్ శ్రీమతి మంజుల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




పాఠ్యపుస్తకాలను పంపిణీ చేస్తున్న దృశ్యం.

# జయ శంకర్ స్ఫూర్తి తెలంగాణకు ఆదర్శం

## జిల్లా టిఎన్జీవో'స్ అధ్యక్షుడు రవి ప్రకాష్




చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 21)ః తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వాసులం దరికీ స్ఫూర్తి దాయకం అని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా టిఎన్జీవో'స్ అధ్యక్షుడు రవి ప్రకాష్ అన్నారు. జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, ప్రగతికి ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ నివాళులర్పించారు. శుక్రవారం టిఎన్జీవో'స్ సెంట్రల్ యూనియన్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు ఘనంగా వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేశారని గుర్తు చేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై అవగాహన కల్పించడంలో జయశంకర్ కీలక పాత్ర పోషించారని, రాష్ట్ర సాధన కోసం తుది శ్వాస విడిచే వరకు పోరాడారని,తెలంగాణ సిద్ధాంతకర్త ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని బి రవి ప్రకాష్‌పేర్కొన్నారు.

# బషీరాబాద్‌లో ఇంటర్ విద్య ప్రారంభం

● స్థానిక విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

● ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి

బషీరాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 21)ః బషీరాబాద్ మండలంలో జూనియర్ కాలేజీ ఏర్పాటు ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఇతర సిబ్బంది నియామకం కోసం ఇచ్చిన ప్రతిపాదన గురించి ఉన్నత విద్యా మండలి ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, స్వయంగా కలిసి విచారించగా, సానుకూలంగా స్పందించి త్వరలో నియామక ప్రక్రియ ఉత్తర్వులుజారీ చేసి విద్యార్థుల అడ్మిషన్స్ ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని మర్యాద పూర్వకంగా కలిసి వివరించారు. బషీరాబాద్ మండలం వెనుకబడిన ప్రాంతం అయినప్పటికీ బషీరాబాద్ మండల ప్రాంత ప్రజలకు విద్యార్థులకు జూనియర్ కళాశాల ఏర్పాటుతో దూర ప్రాంతం వెళ్లడానికి ఇబ్బంది పడి బస్సులు సమయానికి రాక విద్యకు దూరమైన విద్యార్థులకు ఇది గొప్ప అవకాశం అన్నారు.



# లక్షల్లో డొనేషన్లు వసూలు చేస్తున్న కళాశాలల పై చర్యలు తీసుకోవాలి : శశిధర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (జూన్ 21): లక్షల్లో డొనేషన్లు వసూలు చేస్తున్న ఇంజనీరింగ్ కళాశాలల పై చర్యలు తీసుకోవాలని బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ కంబాలపల్లి శశిధర్ రెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం చుట్టుపక్కన ఉన్నటువంటి ఇంజనీరింగ్ కళాశాలలో విచ్చలవిడిగా డొనేషన్ల పేరిట విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల దగ్గర వసూలు చేస్తున్నటువంటి పరిస్థితి కానీ ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏ విధంగానైతే విద్యార్థుల పట్ల మొండి వైఖరి చూయించిందో అదే మాదిరి ఈ ప్రభుత్వం కూడా విద్యార్థులను ఏమాత్రం కూడా పట్టించుకోనటువంటి పరిస్థితి ఈ యొక్క డొనేషన్ల పేరిట లక్షల లక్షలు వసూలు చేస్తున్నప్పటికీ కూడా ఏ ఒక్క ప్రభుత్వ అధికారి కూడా ఈ సమస్య గురించి మాట్లాడనటువంటి పరిస్థితి . విద్యార్థిల యొక్క తల్లిదండ్రులు వాళ్ళ యొక్క ఆస్తులను కూడా పెట్టి మరి ఈ డొనేషన్ను కడుతున్నటువంటి పరిస్థితి కాబట్టి . ఈ విధంగా డొనేషన్లు వసూలు చేస్తున్నటువంటి కళాశాలలపై ఈ యొక్క ప్రభుత్వం కట్టిన చర్య తీసుకోవాలని చెప్పి భారతీయ జనతా యువమోర్చా రంగారెడ్డి జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ కంబాలపల్లి శశిధర్ రెడ్డి తెలియజేయడం జరుగుతుంది లేని పక్షాన రానున్నటువంటి రోజుల్లో ఈ యొక్క సమస్యల పైన విద్యార్థుల యొక్క సమస్యల పైన పోరాడడానికి వెనుకడుగు వేసే ప్రసక్తే లేదు అని తెలియజేస్తూ ఈ యొక్క సమస్యను తక్షణమే పరిష్కరించాలని చెప్పి డిమాండ్ చేయడం జరుగుతుంది.

# నల్లవెల్లి లో ప్రజా సమస్యల పైన సమీక్ష సమావేశం : ఎంపీడీవో నరేందర్ రెడ్డి

యాచారం మేజర్ (న్యూస్ 21): మండల పరిధిలో నల్లవెల్లి గ్రామంలో ప్రజా సమస్యల పైన సమీక్ష సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. అనంతరం సమావేశంలో... కరెంటు సమస్యల పైన ట్రాన్స్ఫర్ సమస్య లూస్ లైన్, రైతుల పొలంలో పోల్స్, అంగన్వాడి సెంటర్ రెండు పోల్స్, మిషన్ భగీరథ కనెక్షన్లు గుర్తించారు. మరియు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు, కాంపౌండ్ వాల్, హిందీ ఉపాధ్యాయుడు భర్తీ చేయాలని, కిచెన్ లో షెడ్ ఏర్పాటు చేయాలని అన్నారు. మిషన్ భగీరథ బోరువాటరు ట్యాంకులు మిక్స్ అవ్వకుండా చూడాలని కోరారు. గ్రామ ప్రజలకు సరిపడా నీళ్లు ఇవ్వాలని తీర్మానం చేశారు ప్రభుత్వం లావణ్యం పట్ల కింద 12 మంది బాండెడ్ లేబర్ ఉన్నారు. కానీ ముగ్గురు రైతులకు పట్టాలిచ్చారు. మిగతా రైతులకు పట్టాకాలంలో ఎక్కించాలని రెవెన్యూ అధికారులను కోరారు. ఉపాధి హామీ కూలీలకు బిల్లులు వెంటనే చెల్లించాలని ఈజీ ఎస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వంద రోజులు నిండని కూలీలకు తప్పనిసరిగా పని చెప్పాలని నిర్ణయించుకున్నారు. మండల పరిషత్ అధికారుల నుండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని



తెలిపారు. మిగతా ప్రజా సమస్యల పైన బడ్జెట్ కోసం ప్రభుత్వాన్ని నిధులు కోరుతామని ఎంపీడీవో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్, స్పెషల్ ఆఫీసర్ ఎంపిఓ ఉమా రాణి, సెక్రెటరీ రామకృష్ణారెడ్డి, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మండల సంఘం నాయకులు

## -ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు చిరస్మరణీయం



మొయినాబాద్ మేజర్ న్యూస్ :తెలంగాణ జాతిపిత సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ 13వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులులు అర్పించారు తెలంగాణ జాతిపిత సిద్ధాంతకర్త, ఉద్యమ సూర్తి ప్రధాత 'ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సేవలు చిరస్మరణీయమని ఎంపీపీ నక్షత్రం జవంత్ కొనియాడారు. జయశంకర్ 13వ వర్ధంతిని పురస్కరించుకుని మొయినాబాద్ చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి పూల మాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం,అధ్యక్షుడు రాంపల్లి సంతోష్ కుమార్ చారి మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ కోసం చేసిన ఆయన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ చారి మాట్లాడుతూ సమైక్యపాలనలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటడంతో పాటు ప్రజలను జాగృతం చేయడంలో కీలకపాత్ర పోషించారని, ఆయన అన్నారు తెలంగాణ సాధనే ఊపిరిగా శ్వాస ఉన్నంత వరకు ఉద్యమించారని తెలిపారు ప్రతి ఒక్కరూ జయశంకర్ అడుగుజాడలో నడవాలని అన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంగ్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాధవరెడ్డి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం వైస్ ప్రెసిడెంట్ రాజ్ గోపాల్ చారి, కోశాధికా, రమేష్ చారి , మాజీ అధ్యక్షుడు కృష్ణమాచారి ,దర్శన్ చారి, ప్రచార కార్యదర్శి యాదగిరి చారి, నాయకుడు జీనుకుంట జనార్దన్, తదితరులు పాల్గొన్నారు

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం : మాజీ సర్పంచ్ పసుపుల పర్వతాలు యాదవ్

కందుకూరు, మేజర్‌న్యూస్( జూన్ 21):: నేటి నిలకడలేని సమాజంలో మానవుడు నిద్రలేచి నప్పటినుండి రాత్రి పడుకునే వరకు ఎదో పనిలో నిమగ్నమై ఆరోగ్యంపై శ్రద్ధ వహించకుండా శారీరకంగా, మానసికంగా కృంగిపోతున్నారని అందుకే మనిషికి యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం దొరుకుతుందని మాజీ సర్పంచ్ పసుపుల పర్వతాలు అన్నారు.11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని జైత్వారం ప్రాథమిక పాఠశాలలో పర్వతాలు యాదవ్ ఆద్వర్యంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నిత్య కార్యక్రమాలలో యోగాను చేర్చుకోవాలని అన్నారు. ప్రాశ్చాత్య దేశాలు సైతం యోగాను ప్రతిదినం ఒక సాధనంగా ఉపయోగించుకుంటున్నారని అన్నారు. విద్యార్థుల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంత లభిస్తాయని వివరించారు. విద్యార్థులకు యోగాసనాల ద్వారానే



ఏకాగ్రత సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలోఎస్.అభినవ్‌రెడ్డి, మహిళా సంఘం సభ్యులు పిరాటి శోభ, గ్రామ కార్యదర్శి వెంకటేష్, ఉపాధ్యయులు ఎస్.అభినవ్‌రెడ్డి,అంగన్‌వాటి టీచర్ కె.సుమతి, పీల్డ్ అస్టిటెంట్ దోమ శేఖర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వలస కార్మికుడు ఉరివేసుకుని ఆత్మహత్య

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 21): వలస కార్మికుడు ఉరివేసుకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కందుకూరు మండలం అగర్‌మియాగూడలో చోటు చేసుకుంది.సీఐ తెలిపసి వివరాల ప్రకారం ఒడిస్సా రాష్ట్రానికి చెందిన బోడో పాండ (27) గత నాలుగు సంవత్సరాల క్రితం బతుకుతెరువు కోసం వచ్చి మండలంలోని అగర్‌మియాగూడ గ్రామ సమీపంలో కొని శ్రీనివాస రావు వ్యవసాయ క్షేత్రంలో మేకలు మేపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు.మృతునితో పాటు 10 మంది పని చేసే వారు ఉంటున్నారని,పాండ మేకలు కాస్తు వ్యవసాయ క్షేతంలోని రూమ్‌లో ఉంటున్నాడు. మృతుని మద్యం అలవాటు ఉందని, అప్పుడుప్పడు తన గ్రామానికి వెళ్ళి వస్తుండే వాడని తెలిపారు.శుక్రవారం పనికి రాకపోవడంతో సూపర్‌వైజర్ అప్పారెడ్డి మల్లేష్ రూమ్‌కు వెల్లి చూడగా గడియపెట్టి ఉండండతో ఎంత పిలిచిన పలుకపోగా పనివారితో తలుపు గడియ పగలగొట్టి చూడగా ఏరివేసుకని ఉన్నట్లు కనిపించాడని తెలిపారు. చీరతో ఉరివేసుకున్న బోడో పాండను కిందకు దింపి చూడగా అప్పటికికే మృతి ఉన్నాడని. మృతుడు ఉదయం అందాజ 6 గంటల సమయంలో తన ఉంటున్న రూమ్‌లో ఉరివేసుకున్నట్లు తెలిపారు. సంఘనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎండి.మక్బుల్ జానీ పేర్కొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ గొప్పవరం : మాజీ సర్పంచ్ జగదీష్ నాయక్



యాచారం మేజర్ న్యూస్ (జూన్ 21): తెలంగాణ రాష్ట్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప వరమని మాజీ సర్పంచ్ జగదీష్ నాయక్ అన్నారు. శుక్రవారం అనంతరం ఆయన మాట్లాడుతూ... మండల పరిధిలో తక్కల్లపల్లి తండాకు చెందిన రామాత్ శంకర్ వైద్య చికిత్సలో భాగంగా గుండె ఆపరేషన్ కోసం సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి నుండి 2,10,000 లక్షలు మంజూరు చేశారు . ఆ చెక్కును మాజీ సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# టిఆర్ఆర్ స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (జూన్ 21): ఏబీవీపీ వీరపట్నం శాఖ ఆధ్వర్యంలో వీరపట్నం నగర కేంద్రంలోని టిఆర్ఆర్ స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలునిర్వహించారు .ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మల్లఖేడి సాయిచరణ్ మాట్లాడుతూ...యోగా మనసును శరీరాన్ని కలిపే వారది లాంటిదని అన్నారు , యోగా వల్ల మానవాళి కి ఏంతో మేలు గజరుగుతుందని తెలిపారు ప్రతి ఒక్కరు కూడ యోగా ను తమ జీవితాల్లో బాగం చేసుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పయ్యాంశెట్టి జగదీశ్, వీరపట్నం ఏబీవీపీ నగర కార్యదర్శి రుద్రపాల మహేందర్, మైలారం పవన్,కోశిక్,గుంజ నవీన్, అరవింద్, వినయ్, యశ్వంత్, జస్వంత్, అజయ్, ఆదిత్య ,తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక, శారీరక ఉపయోగాలు....




మణికొండ, మేజర్ న్యూస్(జూన్ 21)ః యోగా చేయడం వలన మానసిక, శారీరక ఉపయోగాలు ఉన్నాయని ఫైట్ మాస్టర్ రామ్ లక్ష్మణ్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పంచవటి కాలనీలో రోడ్ నెంబర్ 19, 21వద్ద ఉన్న పార్కులో ఉదయం 7గంటలకు యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫైట్ మాస్టర్ రామ్ లక్ష్మణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, సిని నటులు శివ బాలాజీ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరు వయసుతో సంబంధం లేకుండా చేయవచ్చని, మానసిక, శారీరకంగా ఎంతో భాగుంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో చమ్మక్ చంద్ర, జాకీ, జెమిని సురేష్, కుమారన్, చత్రపతి షఫి, సత్యకృష్ణ, మీనా, సోనియా చౌదరి, స్పందన, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రసిడెంట్ దూళిపాల సీతారాం, సెక్రటరీ విద్యాసాగర్‌రెడ్డి, సత్యనారాయణ, పుల్లారావు, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సి. బీరప్ప, జిల్యా కార్యవర్గ సభ్యులు ఎమ్.రాఘవరెడ్డి, నాయకులు కేశవచారి, శివరాంరెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఏయూలో 48 గంటల హ్యాకథాన్



ఘట్కేసర్ మేజర్ న్యూస్(జూన్, 21) మండలంలోని వెంకటాపూర్ గ్రామం లోగల అనురాగ్ యూనివర్సిటీలో అనురాగ్ విశ్వవిద్యాలయం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిపార్ట్ మెంట్ IEEE, కోడింగ్ పిల్లలతో 48 గంటల హ్యాకథాన్ "స్మార్ట్ హక్స్ బీటా 2k24"ని నిర్వహించారు . ఈ కార్యక్రమం 20,21, 22 తేదీల్లో 3 రోజుల పాటు కొనసాగనంది. .ఈ కార్యక్రమానికి డాక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పవన్ కుమార్ ధమరాజు (డేటా అనలిటిక్స్ టిసిఎస్ హెచ్ఐడి (ప్రోగ్రామ్ డైరెక్టర్) మరియు గౌరవ అతిథి శ్రీ ప్రసాద్ ఒరుగాంటి (డేటా సైంటిస్ట్ ఎల్టి.మైండ్ ట్రీ).డాక్టర్. గౌరవ అతిథి శ్రీ ప్రసాద్ ఒరుగాంటి డాక్టర్ పవన్ కుమార్ ధమరాజు ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అర్చన మంత్రి, వైస్ ఛాన్సలర్, డాక్టర్. బాలాజీ ఉత్లా, రిజిస్ట్రార్, డాక్టర్ వి. విజయ కుమార్, డీన్ సో, డాక్టర్. జి.విష్ణు మూర్తి, డీన్ సిఎస్ఇ, డాక్టర్. మహిపతి శ్రీనివాస్, అడ్మిషన్స్ డైరెక్టర్ మరియు డా. ఎ.మల్లికార్జున రెడ్డి, హెచ్ఓడి, ఐఐ తరువాత దీపం వెలిగించడం.ప్రోగ్రామ్ కన్వీనర్స్ డా. M Trupti– అసోసియేట్ ప్రొఫెసర్, విభాగం. AI &ఫ్యాకల్టీ సలహాదారు IEEE CIS AU SBC మరియు డా. పర్దీప్ కుమార్ – అసోసియేట్ ప్రొఫెసర్, DC. AI & ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ కోడింగ్ కబ్స్, ముఖ్య అతిథిగా డాక్టర్ పవన్ కుమార్ ధమరాజు (డేటా అనలిటిక్స్ టిసిఎస్ హెచ్ఐడి ప్రోగ్రామ్ డైరెక్టర్) సమావేశంలో ప్రసంగించారు మరియు జీవితంలో గొప్పతనాన్ని సాధించడానికి ముందుకు సాగడానికి 3 నైపుణ్యాలను (టైమ్ మేనేజ్ మెంట్, కమ్యూనికేషన్, ప్రెజెంటేషన్ స్కిల్స్) మెరుగుపరచాలని విద్యార్థులకు సూచించారు. హ్యాకథాన్ల వంటి ఈవెంట్లలో పాల్గొనడం ద్వారా మాత్రమే ఈ నైపుణ్యాలను మెరుగుపరచవచ్చని ఆయన సూచించారు.గౌరవ అతిథి ప్రసాద్ ఓరుగంటి (డేటా సైంటిస్ట్) అందుబాటులో ఉన్న డేటాను అర్థం చేసుకోవడంలో సమస్య ప్రకటన మరియు నైపుణ్యం గురించి విద్యార్థులకు జ్ఞానోదయం చేశారు. ఇప్పటికే ఉన్న ఏదైనా సమస్యకు పరిష్కారాన్ని కనుగొనడంలో సమస్య ప్రకటనను అర్థం చేసుకోవడం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన విద్యార్థులకు సూచించారు. పరిష్కారాన్ని కనుగొనడం హ్యాకథాన్ల లక్ష్యం కాదని, సమస్యను నిర్వచించడం, అర్థం చేసుకోవడం మరియు డేటా విశ్లేషణ దానిని పరిష్కరించడంలో కీలక కారకాలు అని కూడా ఆయన అన్నారు. బూట్ క్యాంప్ రెండు అంశాలపై నిర్వహించబడుతుంది.

IoT మరియు AI మరియు ML మోడల్ లను భద్రపరచడం. AI మరియు ML మోడల్ లను భద్రపరచడానికి స్పీకర్ Mr.Arjun ఉప్పలపతి, సైబర్ సెక్యూరిటీ మేనేజర్, క్యాప్ జెమిని మరియు IoT సెషన్ స్పీకర్ డా. దుర్గేష్ నందన్, అసోసియేట్ డీన్ ఆఫ్ రీసెర్చ్ మరియు అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ సిఎస్ &ఐ, ఎస్ఆర్ విశ్వవిద్యాలయం, వరంగల్.స్పీకర్లను డాక్టర్ ఎ.మల్లికార్జున రెడ్డి, హెచ్ఓడి, ఎఐ సత్కరించారు భారతదేశం నలుమూలల నుండి వివిధ రాష్ట్రాల నుండి 200 మంది విద్యార్థులు పాల్గొనడంతో SmartHacks 2k24 విజయవంతమైంది.

# యోగ ఆరోగ్య సూత్రం

## పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో వైభవంగా యోగా దినోత్సవం

కీసర,మేజర్ న్యూస్:ప్రపంచ ప్రజలందరికీ యోగా ఒక్క ఆరోగ్య సూత్రమని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ మల్క కొమరయ్య పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ స్ఫూర్తిని కీసరలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. సమతుల్య మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంలో యోగా పాత్రను నొక్కిచెప్పే లక్ష్యంతో అనేక జ్ఞానోదయ కార్యక్రమాలను పాఠశాల పాఠశాల డైరెక్టర్ సుశీల్ కుమార్ నిర్వహిస్తున్నారు. ఈ వేడుక "స్వీయ మరియు సమాజం కోసం యోగా" థీమ్ ద్వారా మార్గనిర్దేశం చేయబడిన సంపూర్ణ విద్య మరియు విద్యార్థుల శ్రేయస్సు కోసం పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ యొక్క అంకితభావాన్ని వివరించారు. పాఠశాల్లో జరిగిన అంతర్జాతీయ యోగా వేడుకల్లో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ





విద్యావేత్త, రోటరీ క్లబ్ ఆఫ్ కంటోన్మెంట్ సికింద్రాబాద్ అధ్యక్షుడు డాక్టర్ రామ శేషగిరిరావు చెన్నప్రగడ, సీఈఓ గీతా భాస్కర్, ప్రత్యేక అతిథి, ప్రముఖ సెలబ్రిటీ యోగా ట్రైనర్ ప్రియాంక, మందగడ్డ తదితరులకు పాఠశాల అధ్యాపక బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పూర్వ ప్రాథమిక విద్యపై అంగన్వాడీ టీచర్లకు శిక్షణ

కొడంగల్ మేజర్ న్యూస్ (జూన్ 21):
పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమంలో భాగంగా కొడంగల్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ టీచర్ లకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు సీడీపీవో విజయలక్ష్మి తెలిపారు. స్థానిక సీడీపీవో కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ లో ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు ఈ నెల 20 నుంచి వచ్చే నెల 10 వరకు పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణా నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్వ ప్రాథమిక విద్య పిల్లల్లో విజ్ఞానం పెంపొందించడం కోసం దోహదపడు తుందని తెలిపారు. అంగన్వాడల్లో పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసించిన చిన్నారులు మున్ముందు తరగతుల్లో మరింత చురుకుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు ప్రభ జగదీశ్వరి, సూపర్ వైజర్ లు, అంగన్వాడీ టీచర్ లు, పోషణ అభియాన్, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 21)ః మండలం లోనీ చెల్లాపూర్ గ్రామంలో ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు నిర్వహించరు. రైతులు ఉదయమే ఏడ్లను శుభ్రం చేసి వాటి కొమ్ములకు రంగులు పూసి కట్టేకడిని దుప నైవేద్యలతో పూజిస్తారు. సాయంత్రం డప్పులు మేళాతళలతో ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి పటేల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ మండలం లో అధిక వర్షలు పడి రైతులు సుఖ సంతోషాలతో పడి పంటలు పండించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి పటేల్ విజయ్ కుమార్ మాజీ సర్పంచ్ శరణయ్య ఏ మల్లేషం మాజీ జడ్పీటీసీ వెంకటమ్మ పకిరప్ప ఎర్ర రాజప్ప సి పెద్ద రాములు సుంకరి శ్రీనివాస్ రీపోటర్ హన్మంతు సూర్య రీపోటర్ శ్యామ్ సుందర్ ఎం రాఘవేందర్ ఆర్ మహేష్ మాజీ వార్డ్ మెంబర్స్ గ్రామ ప్రజలు శివాజీ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని కొటాలగూడలో మొక్కులు



మొక్కులు చెల్లించు కుంటున్న గిరిజనులు

వికారాబాద్, మేజర్న్యూస్ (జూన్ 21)ః వర్షాలు సంవృద్ధి కురిసి, పంటలు బాగా పండాలని గిరిజనుల ఆరాధ్యదైవం సీత మాతకు ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని కోటాలగూడ గిరిజనులు తెలిపారు.ప్రతి సంవత్సరం జూన్ మాసంలో శుక్రవారం పుడూర్ మండలం గొంగుపల్లి గ్రామంలో ఉన్న గిరిజనుల ఆరాధ్యదైవం సీతా మాతకు వికారాబాద్ మండలం కోటాలగూడ గ్రామంలోని గిరిజనులు ప్రత్యేక పూజలు చేస్తారు.అందులో భాగంగానే ఈ ఏడాది(శుక్రవారం) కూడా సీత మాతకు కోటాలగూడ గిరిజనులు పూజలు చేశారు. కోటాలగూడ గిరిజనులు పూజలు చేసిన రోజు కచ్చితంగా వానదేవుడు కరుణించి వర్షం పడటం ఆనవాయితీగా వస్తుందన్నారు.సీత మాత కటాక్షం ప్రజలందరిపై వుండాలని కోరినట్లు గిరిజనులు తెలిపారు. రైతులు వేసినా పంటలు బాగా పండి ధాన్య సిరులతో తులతూగలని వారు దేవుణ్ణి ప్రార్థించారు. ఈ పూజ కార్యక్రమంలో కోటాలగూడ గిరిజనులు 500 మంది పాల్గొన్నారు.

# ఏయూలో యోగా దినోత్సవం



ఘట్కేసర్ మేజర్ న్యూస్(జూన్, 21):
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భం గా అనురాగ్ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సెల్, ఎన్సిసి యూనిట్ యోగా ప్రాముఖ్యతపై సెషన్ను నిర్వహించాయి. యోగా వేడుకల్లో భాగంగా 450ం ఎన్సిసి క్యాడెట్లు, ఎన్ఎస్ ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు మరియు విశ్వవిద్యాల యంలోని ఫ్యాకల్టీ సభ్యులకు యోగా శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి అనురాగ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్.అర్చనా మంత్రి పాల్గొని, పాల్గొనేవారిని ఉద్దేశించి ప్రసంగించారు మరియు యోగాతో ముడిపడి ఉన్న తన జీవిత కథను పంచుకున్నారు మరియు ఆమె మంచి మరియు దీర్ఘా యువు జీవించడానికి మానసిక ఆరోగ్యం, శారీరక ఆరోగ్యం, ఆధ్యాత్మిక ఆరో గ్యం మరియు ఆర్థిక ఆరోగ్యం వంటి 4 విషయాలను పంచుకున్నారు. ఈ కార్య క్రమంలో డీన్ సో ప్రొ.వి.విజయ్ కుమార్, ఎన్ఎస్ఎస్ సెల్ అండ్ ఎన్సిసి సిటిఓ డాక్టర్ సి.మల్లెశ ప్రోగ్రాం కోఆర్నేటర్, టిఎస్ అండ్ ఎపి రాష్ట్ర డైరెక్టర్ విజయరావు, యూత్ అధికారి ఈసయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు: పురుషోత్తం, కిరణ్కు మార్, శిక్షకులు: నవీన్, సాగర్, మమత మరియు అనీష్ పాల్గొన్నారు.

# ఘ్యాన్సిమియగూడ రైతులకు పట్టా పుస్తకాలు ఇవ్వాలి

## కాం(గ్రెస్ యువనాయకులు చిల్కమర్రి మహేందర్





శంషాబాద్, మేజర్న్యూస్ (జూన్ 21) : శంషాబాద్ మండల పరిధిలోని ఘ్యాన్సిమియగూడ గ్రామ రైతుల చిరకాల డిమాండ్ తమ వ్యవసాయ పొలాలకు పట్టాదారు పాసు పుస్తకాలు, రైతుబంధు, రైతుబీమా, రైతు ఋణాలు, రైతు సబ్సిడీలు ఇవ్వాలని శంషాబాద్ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిల్కమర్రి మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా ఇంచార్జి చిన్నారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఘ్యాన్సియగూడ రైతులకు పట్టా పుస్తకాలు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మాత్రమే సాధ్యమౌతుందని చిల్కమర్రి మహేందర్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్, తోక మల్లేష్, తోక జంగయ్య, మాజీ వార్డు సభ్యులు రవీందర్ గౌడ్, సుజాత, మల్లేష్ గౌడ్, గ్రామ రైతులు సిద్దయ్య, బాబు, సురేష్, దివాకర్, ప్రవీణ్, సత్తమ్మ, చంద్రకళ, రాజు, మల్లేష్, బాల్రాజ్, లింగయ్య, యాదయ్య, చంద్రయ్య, ప్రభాకర్, శేకర్, రాములు, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి. కొండా విశ్వేశ్వర్ రెడ్డి శుభాకాంక్షలు



మణికొండ, మేజర్ న్యూస్(జూన్ 21): చేవెళ్ల పార్లమెంట్ బిజెపి ఎంపి. కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపొందినందుకు ఆయన నివాసంలో శుక్రవారం మనికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్రెడ్డి ఆధ్వర్యంలో చిత్రపురి కాలనీ వాసులు ఎంపిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కాకరానికి కృషి చేయాలని కొరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సి.బీరప్ప, చిత్రపురికాలనీ ప్రసిడెంట్ ఆర్. సూర్యనారాయణ, ఎమ్ శ్రీనివాస్, నాగబాబు, రామ్మూర్తి, బాల మురళీకృష్ణ, రాంబాబు, కృష్ణ, రవికుమార్రెడ్డి, శేకర్, కృష్ణారెడ్డి, అఖిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా చేద్దాం... సంపూర్ణ ఆరోగ్యంతో జీవిద్దాం...!

★ ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్య భారత్ దిశగా మోడీ అడుగులు ★మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల





బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 21): భారతీయ ఆధ్యాత్మిక కళ యోగ విశ్వవ్యాప్తంగా మన్ననలు పొందడం గర్వకారణం యోగా చేద్దాం సంపూర్ణ ఆరోగ్యంతో జీవిద్దాం అని నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు అన్నారు.బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడలో వైయస్సార్ పార్క్ లో అంత ర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ.....ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్య భారత్ దిశగా మోడీ అడుగులు వేస్తున్నారని వైయస్సార్ పార్క్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ముఖ్య అతిథులుగా అందెల శ్రీరాములు యాదవ్ యోగా గురువు శ్రీనివాస వాజ్పాయ్ పాల్గొన్నారు. కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరి చేత యోగాసనాలు చేయించారు. వక్తలు మాట్లాడుతూ... భారత దేశంలో ప్రసిద్ధి చెందిన ప్రాచీనమైన యోగా శాస్త్రం నేడు ప్రపంచ దేశాలలో విశేషంగా ఆదరణ పొందుతూ ఆదరించబడుతుందని మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఆరోగ్య భాగ్యాన్ని మించిన సంపద లేదు అని వివరిస్తూ ప్రతి ఒక్కరూ రోజువారి కార్యక్రమాల్లో యోగాసనాలు వేసి ధ్యానం చేసి శారీరక మానసిక ఉల్లాసాన్ని పొందాలని కోరారు. పూర్వీకులు మనకు ఇచ్చిన యోగ శాస్త్రాన్ని అభ్యసిస్తూ భావితరాలకు మార్గదర్శకం కావాలని తద్వారా ఆరోగ్య భారత్ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామిడి శూరకర్ణ రెడ్డి, నవారు శ్రీనివాసరెడ్డి ,రామిడి వీర కర్ణ రెడ్డి ,జ్వరాల ప్రభాకర్, జి శశివర్ధన్ రెడ్డి ,భాస్కర్ లక్ష్మీనారాయణ, సంపత్ రెడ్డి, లక్ష్మారెడ్డి ,జంగా చారి, లక్ష్మీనరసింహారెడ్డి, శ్రీధర్ నాయక్ ,సైదులు పరిసర కాలనీవాసులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారే నేతలపై అనర్హత వేటు వేయాలి

## జల్ పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 21):పార్టీ మారే నేతలపై పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం అనర్హత వేటు వేయాలని జల్ పల్లి మునిసిపాలిటీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామేద్ అన్నారు.ఒక పార్టీ గుర్తు,మేనిఫెస్టో ఆధారంగా ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిధులు మరో పార్టీకి మారడం అనైతికం అన్నారు. అధికారమే పరమావధిగా రాజకీయ నాయకులు అంగ వస్త్రాలు మార్చినంత సులవుగా పార్టీలు ఫిరాయిస్తున్నారు. అధికారం కోసం ఊసరవెల్లులని మరిపించేలా రోజుకో పార్టీ మార్చుతూ తమను గెలిపించిన ప్రజల అభివృద్ధి కోసమే మారాల్సి వస్తుందని బుకాయిస్తున్నారు. తమను ఎన్నికల్లో గెలిపించిన పార్టీ సిద్ధాంతాల పట్ల కార్యకర్తల పట్ల గౌరవం లేకుండా తల్లి లాంటి పార్టీని మోసం చేయడం దురదృష్టకరం.స్వయంగా ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంటికి వెళ్లి పార్టీ మారాలని ప్రోత్సహించడం అనైతిక చర్యగా తెలంగాణ సమాజం గుర్తించాలి. ప్రజల తీర్పుని ధిక్కరించి ఇతర పార్టీలలోకి ఫిరాయిస్తున్న వారిని భవిష్యత్తులో చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు షర్ఫుద్దీన్ హామేద్.

# నిమ్స్ ఆసుపత్రిలో వీల్ చైర్లు పంపిణీ చేసిన హరిహర పుత్ర అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆసిఫ్ నగర్



గండిపేట్, మేజర్ న్యూస్ (జూన్ 21):నిమ్స్ హాస్పిటల్లో క్యాన్సర్ వార్డులో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆసిఫ్ నగర్ వారు బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తలారి ప్రేమ్ కుమార్ వీల్ చైర్లు డొనేట్ చేశారు. ఈ అవకాశాన్ని కల్పించిన నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ సాంబశివుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తలారి ప్రేమ్కుమార్ మాట్లాడుతూ.. రోగుల కోసం ప్రత్యేకంగా వీల్ చైర్లు పంపిణీ చేయడం జరిగింద ఈ కార్యక్రమంలో విక్కీ, మేడ సుధాకర్, నిమ్స్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుళ్లిన ఆహార పదార్థాలను వినియోగదారులకు అందిస్తే చర్యలే – బీజేఎంసీ కమిషనర్ శరత్చంద్ర



గండిపేట్, మేజర్ న్యూస్ (జూన్ 21): బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్లో కుళ్లిన ఆహార పదార్థాలను విని యోగ దారులకు అందిస్తే కఠినంగా వ్యవహరిస్తామని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర హెచ్చరించారు. హోటళ్ల నిర్వాహకులపై ఎంతో నమ్మకంతో హోటల్లో ఆహారం తీసుకుంటారని, వారి నమ్మకాన్ని ఒమ్ము చేయవద్దన్నారు. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని పలు హోటళ్లల్లో కార్పొరేషన్ అధికారులతో కలిసి ఆయన తనిఖీలు నిర్వహించారు. కుళ్లిన ఆహార పదార్థాలను ఎక్కడెక్కడ ప్రజలకు అందిస్తున్నారో వారిని గుర్తించారు. అందులో భాగంగా జీషాన్ హోటల్లో కుళ్లిన ఆహార పదార్థాలను గుర్తించి వారికి రూ.10 వేల జరిమానాను విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కార్పొరేషన్లో అడ్డగోలుగా కుళ్లిన పదార్థాలను వినియోగదారులకు అందిస్తున్నారని, ఇది సరైంది కాదన్నారు. కుళ్లిన పదార్థాల కారణంగా అనారోగ్యం పాలు అవుతారని, ఇలాంటి హోటళ్లను ఉపేక్షించేది లేదన్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న హోటళ్ల నిర్వాహకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# బదిలీపై వెళ్తున్న ఇర్విన్ బ్యాంక్ మేనేజర్కు ఘనసత్కారం



మాడ్గుల, మేజర్న్యూస్ (జూన్ 21): మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామీణవికాస్ బ్యాంక్లో మేనేజర్ గా పనిచేస్తున్న శివారెడ్డి బదిలీపై కల్వకుర్తి బ్రాంచ్కు వెళ్తున్నారు. ఈమేరకు శుక్రవారం బదిలీపై వెళ్తున్న మేనేజర్ను ఇర్విన్ తాజా మాజీ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యాయాదవ్ స్థానిక నాయకులు, ఖాతాదారులతో కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మేనేజర్ శివారెడ్డి గత మూడు సంవత్సరాలుగా ఉత్తమ సేవలందించి ఇర్విన్తో పాటు సమీప గ్రామాల రైతులు, మహిళలు, ఖాతాదారుల మన్ననలు పొందారని కొనిడాయారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వార్డుసభ్యులు ఈసం తుప్పలయ్యాగౌడ్, నాయకులు, ఖాతాదారులు పాలకూర్ల యాదయ్యాగౌడ్, బెల్లంకొండ రవి, పబ్బు యాదయ్యాగౌడ్, జెల్ల శేఖర్గౌడ్, బావండ్లపల్లి యాదయ్య, దస్రునాయక్, మామిడి వెంకటయ్యాగౌడ్, కడారి మల్లయ్యాయాదవ్, రూపాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యంగా ఉండి అభివృద్ధి చేసుకుందాం

**– టీజేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం – షాద్‌నగర్‌లో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహావిష్కరణ**



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జూన్ 21): తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రారంభమైందని, అందరు కలిసి ఐక్యంగా ఉండి అభివృద్ధి చేసుకుందామని టీజేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. షాద్‌నగర్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని కోదండరాం ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలంతో పచ్చని తెలంగాణలో చిచ్చుపెట్టే కుట్రలకు పాల్పడుతుందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తెలంగాణ వ్యతిరేకికి గవర్నర్ బాధ్యతలు అప్పగించే ఏర్పాట్లు చేస్తుందన్నారు. తెలంగాణ ప్రగతిని అడ్డుకునే కుట్రలకు కేంద్రం పాల్పడుతుందన్నారు. రాష్ట్రం సాధించడం ఒక ఎత్తైతే ప్రగతి మరో ఎత్తు అని, అలాంటి ప్రగతికి కేంద్ర ప్రభుత్వం విఘాతం కల్పించేలా కేంద్రం వ్యవహరిస్తే సహించేదిలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషకరమని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని యువత రాష్ట్ర బాగుకోసం ముందుకు సాగాలన్నారు.



**జయశంకర్‌ను అవమానించిన కేసీఆర్ : ఎమ్మెల్యే**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఎజెండాతో ముందుకు వచ్చిన కేసీఆర్ ఉద్యమకారులను అడుగడుగునా అవమానించారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రొఫెసర్ జయశంకర్‌కు తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా అనేక అవమానాలకు గురి చేసిన ఘతన కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఉద్యమకారులను కాంగ్రెస్‌పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఆదరిస్తుందన్నారు. ప్రజా ఉద్యమాల తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మార్చిన మహానుభావుడు కేసీఆర్ అన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణంకోసం నిధులు సమకూర్చుకునేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించుకుంటున్నామన్నారు. ప్రభుత్వానికి తగిన సమయం ఇస్తే అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్, అర్జునప్ప, టీజీ శ్రీనివాస్, కరుణాకర్, రఘు, దిలీప్‌కుమార్, కొంకళ్ల చెన్నయ్య, బాబర్‌ఖాన్, యాదయ్యయాదవ్, నక్క గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ యోగ దినోత్సవం విజయవంతం



షాద్ నగర్, మేజర్ న్యూస్ (జూన్ 21):అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ కార్యక్రమం శుక్రవారం షాద్ నగర్ నూరు కళాశాల గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్నేషనల్ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ సుజాత మాట్లాడుతూ యోగా.. మన జీవితంలో ఎన్నో సంవత్సరాల నుంచి భాగమై పోయిందని, యోగాసనాల ప్రాధాన్యతని బట్టి మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 2015 జూన్ 21న ప్రకటించారని అన్నారు. అప్పట్నుంచి ప్రతి సంవత్సరం జూన్ 21న యోగా డేని సెలబ్రేట్ చేసుకుంటున్నారని అన్నారు.అదేవిదంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగ దినోత్సవం నాగర్ కర్నూల్ గురుకుల కళాశాల ఆధ్వర్యంలో షాద్ నగర్ లోని నూర్ కళాశాల గురుకుల బాలికల కళాశాలలో నిర్వహిస్తున్నామని అన్నారు.

కళాశాల పి డి కె లక్ష్మి మాట్లాడుతూ... యోగ అనేది వయసుతో సంబంధం లేకుండా అందరికీ ఉపయోగ పడుతుందని, దీని ద్వారా ఆరోగ్యం తో పాటు మానసిక స్థితి, భౌతికంగానే కాకుండా మానసికమైన వివత్వం లభిస్తుందని అన్నారు. విద్యార్థులు యోగ ద్వారా ఎంతో ఉత్సాహంగా ఉంటారు మరియు జ్ఞాపకశక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుజాత పిడికె లక్ష్మీ విద్యార్థులు కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 21): ఆమనగల్లు పట్టణంలోని శ్రీకర యోగా ఆరోగ్యకేంద్రంలో శుక్రవారం నిర్వాహకురాలు డాక్టర్ దొంతు సుజల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుజల మాట్లాడుతూ వెయ్యి అడుగుల ప్రయాణం ఒక్క అడుగుతోనే మొదలవుతుంది, ఆ తొలి అడిగే యోగ అన్నారు. యోగ జీవితాన్ని మానసిక , శారీరక ఆరోగ్యంతో ఉండేందుకు దోహదం చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమ దైనందిత జీవితంలో యోగాను అలవర్చుకోవాలని దొంతు సుజల కోరారు. ఈ కార్యక్రమంలో జి.పద్మ, పాపిశెట్టి శ్వేత, కవిత, పవిత్ర, శ్రావణి, సుజాత, లక్ష్మి, సంగీత, అరుణ, వసంత, గాయత్రి , రాధిక పాల్గొన్నారు.

## తెలంగాణ మలిదశ ఉధ్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిది

**– ఆమనగల్లు ఎంపిపి అనితవిజయ్**



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 21): తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ శాశ్వతంగా నిలిచిపోతారని ఆమనగల్లు ఎంపిపి అనితవిజయ్ అన్నారు. తెలంగాణ మళిదశ ఉధ్యమానికి దిశానిర్ధేశం గావించి తెలంగాణ జాతిపితగా ఖ్యాతి గడించినట్లు ఆమె కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ 13వ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవరణలో ఉన్న జయశంకర్ విగ్రహానికి ఎంపిడిఓ కుసుమమాధూరి, పశువైద్యాధికారి డాక్టర్ విజయ్‌కుమార్, విద్యుత్‌శాఖ ఏడి శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎంపిపి అనితవిజయ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషిని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర ఎంతో కీలకమన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అనంత్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి నిట్ట నారాయణ, ఎంపిటిసిలు నిట్ట మంగమ్మ నారాయణ, సరిత పంతు, కుమార్, పంచాయతీ రాజ్ ఏఈ కృష్ణయ్య, మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగులు సిబ్బందితో పాటు స్థానిక నాయకులు విజయ్, విజయ్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు .

# సమాజ హితానికి అక్షరాన్ని అంకితం చేసిన వ్యక్తి రామోజీ

**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటి కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సమాజ హితానికి అక్షరాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి రామోజీరావు అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటి కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. గురువారం ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో రామోజీరావు దివ్య సంస్మరణ సభను నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా రామోజీరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధాంతాల కోసం ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిజాన్ని నిర్భయంగా రాసిన వ్యక్తి రామోజీ రావు అంటూ ప్రస్తుతించారు. సీనియర్ పాత్రికేయులు ఉడయవర్లు మాట్లాడుతూ చేపట్టిన అన్ని రంగాల్లో అత్యంత విజయవంతమైన గొప్ప వ్యాపార దక్షుడు అన్నారు. రైతులపై ఆయన అత్యంత ప్రేమ, గౌరవం, అభిమానం కలిగినగొప్ప మానవతా వాది అన్నారు. ఈనాడు స్టేట్ డెస్క్ పాత్రికేయులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగులకు క్రమశిక్షణతో పాటు నైతిక విలువలను నేర్పించిన గొప్ప వ్యక్తి రామోజీరావు అన్నారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దైవజ్ఞశర్మ, ఉప్పల స్వప్న, భాగ్యలక్ష్మి, మంజుల, సర్వాచారి, హర్ష, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజీ, పాఠశాలలను సందర్శించిన మాజీ మంత్రి సబితా



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 21 ): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సిర్లాహిల్స్ కాలనీలో నూతనంగా నిర్మించబడి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న జూనియర్ కళాశాలను పాఠశాలలను మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.... ఎన్నికల కోడ్ వలన కాలేజీ ప్రారంభం కొంచెం జాప్యం జరిగినందువల్ల ప్రభుత్వ పాఠశాలలో ఒక పూట ఏడవ తరగతి వరకు స్కూలు మధ్యాహ్నం ఒక పూట కాలేజీని నిర్వహించారు. జూనియర్ కళాశాల ప్రారంభోత్సవం కొరకు మంత్రి శ్రీధర్ బాబుతో మాట్లాడడం జరిగిందని రెండు రోజుల్లో అధికారికంగా ప్రారంభం అవుతుందని తెలిపారు. కళాశాల పాఠశాలను సందర్శించిన వారిలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా, బడంగ్పేట్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, ఫ్లోర్ లీడర్లు సూర్ణగంటి అర్జున్, అర్కల భూపాల్ రెడ్డి, గౌరవ కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# పల్లవి స్కూల్లో అనేక స్పోర్ట్స్ కార్యక్రమాలు నేర్పించడం గొప్ప విషయం -టాలీవుడ్ నటుడు నవీన్ చంద్ర




ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (జూన్ 21): పల్లవి స్కూల్లో అనేక స్పోర్ట్స్ కార్యక్రమాలు నేర్పించడం గొప్ప విషయం అని టాలీవుడ్ నటుడు నవీన్ చంద్ర అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని చింతపల్లి గూడలో ఉన్న పల్లవి స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా టాలీవుడ్ నటుడు నవీన్ చంద్ర హాజరై విద్యార్థులతో కలిసి యోగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పల్లవి స్కూల్ విద్యార్థులు చేసే అల్లరిని చూస్తూ తన బాల్య జీవితాన్ని గుర్తు చేసుకున్నానని అన్నారు. పిల్లల యొక్క భవిష్యత్తు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల చేతుల్లోనే ఉందని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలందరికీ యోగా నేర్పించడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో యోగాను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా రంగానికి పెద్దన్న రామోజీ రావు

**కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు, సామాజిక వేత్త కృష్ణాదిశేషు**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః పత్రికా రంగానికి కొత్త ఒరవడి దిద్దిన వ్యక్తి రామోజీరావు అని సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు, వాస్తు నిపుణులు పెంటపాటి కృష్ణాదిశేషు అన్నారు. కేవలం పత్రికా రంగానికే కాక వ్యాపార రంగానికి కూడా పెద్దన్న రామోజీ రావు అన్నారు. ఎల్డర్స్ క్లబ్ ఇంటర్‌నేషనల్ ఫౌండేషన్ సమన్వయ కర్త అయిన కృష్ణాదిశేషు ఆధ్వర్యంలో ఎస్.కె.డినగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని రామోజీ రావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కృష్ణాదిశేషు మాట్లాడుతూ కేవలం పత్రికా రంగంలోనే కాకుండా ఇంతర రంగాల్లో కూడా విజయాన్ని అందిపుచ్చుకున్న అరుదైన వ్యక్తి దిగ్గజం రామోజీరావు అన్నారు. ప్రపంచంలో గుర్తింపు పొందే విధంగా రామోజీ ఫిలిం సిటీ కి రూపమిచ్చిన రూపకర్త రామోజీ రావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సమాజం అధ్యక్షులు మంగపతిరావు, ఫెవికోల్ ప్రతినిధి జైపాల్‌రెడ్డి, వాసవి క్లబ్ ప్రతినిధులు శివనాగేశ్వర్‌రావు, శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.